కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 15, ఫిబ్రవరి 2025 — 16 పేజీలు

వేసవి వడగాలుల నష్టాల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

16లో.. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

2 లో..

జవహర్ నవోదయ ఎక్కడ..

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాకు మంజూరైన జవహర్ నవోదయ గురుకు లం పాఠశాల ఏర్పాటు వ్యవహారం ప్రజా ప్రతినిధుల మధ్య రాజకీయ పార్టీల మధ్య వివాదాస్పద మవుతోంది. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన అనంతరం జిల్లా కేంద్రంలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలని వినతిపత్రాలు అందించారు. ఈ క్రమం లో ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి 7 జవహర్ నవోదయ కేంద్రాలను కేటాయించింది. అందులో జగిత్యాల జిల్లాకు ఒకటి జవహర్ నవోదయ స్కూలును కేటాయించారు . కాగా జవహర్ నవోదయ కేంద్రాన్ని ధర్మపురి నియోజకవర్గంలోని నేరెళ్లలో ఏర్పాటు చేసేలా ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్కుమార్ జాతీయ రహదారి సమీపంలో 37 ఎకరాల స్థలం కేటాయించారు. అయితే ధర్మపురి పెద్దపల్లి పార్ల మెంట్ పరిధిలోకి వస్తుంది. దీంతో కొందరు నిజామా బాద్ ఎంపీ అర్వింద్ దృష్టికి తీసుకెళ్లగా నిజాంబాద్ పార్లమెంటు పరిధి జగిత్యాలలో ఏర్పాటు చేసేలా చూడాలని కోరినట్లు తెలుస్తోంది. దీంతో నిజాంబాద్ ఎంపీ అరవిందు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి జవహర్ నవోదయ స్కూల్ ను జగిత్యాలలో ఏర్పాటు చేయాలని, దానితోపాటు ఏకలవ్య, కేంద్ర విద్యాలయం ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేసినారు.

జవహర్ నవోదయ ఏర్పాటుపై వివాదం

నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో ఏర్పాటు చేయాలని ఎంపి అరవింద్ డిమాండ్

పెద్దపల్లి పార్లమెంటు ధర్మపురి నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని ఎంపీ వంశీకృష్ణ ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పట్టు

కేంద్ర మంత్రులను కలిసిన ఎంపిలు అరవింద్, వంశీకృష్ణ ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

ధర్మపురి నియోజకవర్గం నేరెళ్లలో 37 ఎకరాల భూమి సేకరణ

జగిత్యాల నియోజకవర్గం చలిగాల్ ప్రాంతంలో భూమి సేకరణ

స్థలాల పరిశీలించిన అధికారులు

నవోదయ ఏర్పాటుపై ప్రజా ప్రతినిధుల మధ్య పోటాపోటి

పనులున్నాయంటూ సిబ్బంది,రైతులతో సమావేశాలు ఉన్నాయంటూ కార్యాలయానికి రాని ఏ ఏ ఓ కార్యాలయ తాళం తీయకపోవడంతో వివిధ పనుల కోసం వచ్చిన రైతుల నిరీక్షణ

2 లో..

12 గంటల దాటిన తెరుచుకోని వ్యవసాయ కార్యాలయం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త :

ప్రభుత్వ కార్యాలయాలు సరైన సమయానికి తెరవకపోవడంతో వివిధ పనుల కోసం వచ్చిన ప్రజలు కార్యాలయాల బయట నిలబడి ఇబ్బందులు పడుతున్నారు. యాసంగి సీజన్ ప్రారంభంతో పాటు రైతు రుణమాఫీ, రైతుబంధు, సబ్సిడీ ఎరువులు, విత్తనాల పనులపై వేములవాడ వ్యవసాయ కార్యాలయానికి వచ్చిన రైతులకు కార్యాలయం తాళం తీయకపోవడంతో బయట నిరీక్షించాల్సి వస్తుంది. శుక్రవారం వేములవాడ మండల పరిషత్ ఆవరణలో ఉన్న వ్యవసాయ కార్యాలయానికి వెళ్లిన ప్రభాత వార్తకు కార్యాలయం తాళం తీయకపోవడం కనిపించింది. మధ్యాహ్నం 12 గంటలకు అయినా కార్యాలయ సిబ్బంది కార్యాలయం తీయలేదు.

శివనామస్మరణతో మార్మోమోగిన పురవీధులు

గడప గడపకు భక్తుల బ్రహ్మరథం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రాంతంలో ముక్కోటి దేవతల ఆలయాలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్న జమ్మికుంట పట్టణంలో ఈ మాఘమాసంలో అనేక ఆలయాలలో బ్రహ్మోత్సవాలు, వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్తర తెలంగాణ ప్రాంతానికి ఆనాడు 1939లో కొండూరు వంశస్థులు అన్నపూర్ణ, విశాలక్షి సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయం (బొమ్మలగుడిని) ఆనాడు లక్షలాది రూపాయల వ్యయంతో అపురూపమైన శిల్పకళతో నిర్మించారు. ఈ ఆలయాన్ని చూసిన తెలంగాణ ప్రాంతంలోని పలు జిల్లాల వ్యాపార, వాణిజ్య వర్గాలు ఖమ్మం, వరంగల్, మహాబూబాబాద్, సిద్దిపేట, నిజామాబాద్...

16లో..

జవహర్ నవోదయ ఎక్కడ..

మొదటి పేజి తరువాయి..

దానికి కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. కాగా ఈ విషయమై కొద్దిరోజులుగా వివాదం రాజుకుం టోంది. జగిత్యాలకు తరలిస్తారని ప్రచారం కావడంతో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఢిల్లీకి వెళ్లి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాను కలిసి వినతిపత్రం అందించారు. ధర్మపురి నియోజకవర్గ నేరె ళ్లలో 37 ఎకరాల స్థలం ఉందని, ఇక్కడే ఏర్పాటు చేయాలని కోరారు. మరోవైపు జగిత్యాలలోని చల్ గల్ వాలంతరీ వద్ద స్థలాన్ని పరిశీలించాలని జగిత్యాల ఎమ్మెల్యే, నిజామాబాద్ నిజాంబాద్ ఎంపీ ఎంపీ అర్వింద్ లు కేంద్ర మంత్రుల ను కలవడంతో పాటు సీఎం రేవంత్ రెడ్డి ని కూడా కలిశారు . కాగా వచ్చే విద్యాసంవత్సరం నుంచే తరగతులు ప్రారం భించే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందుగా అద్దె భవనంలో నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు అంతేకాకుండా చొప్పదండి జవహర్ నవోదయ స్కూల్ ప్రిన్సిపాల్ జగిత్యాల జిల్లాలో నవోదయ స్కూల్ ఏర్పాటుపై స్థల పరిశీలన తదితర విషయాలు ప్రణాళికలు రూపొందించడానికి జగిత్యాల జిల్లాకు వచ్చినట్లు తెలిసింది. నవోదయ పాఠశాల ఏర్పడుతూ అనేక ప్రయోజనాలు..

నవోదయలో విద్యార్థికి సీటు రావాలంటే ఎంతో ప్రయత్నించాల్సి ఉంటుంది. ఐదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులను అర్హత పరీక్ష ఆధారంగా ఆరో తరగతిలో ప్రవేశం కల్పిస్తారు. 12వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియంలో సీబీఎస్ ఈ విద్య అందిస్తారు. సుమారు 600కు పైగా విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. ఇప్పటికే జిల్లాలో గురుకులాలు ఉం డడం.. ఇటీవల కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడంతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో జవహర్ నవోదయ విద్యాలయం కూడా జగిత్యాల ఏర్పాటు చేస్తే విద్యార్థులకు మేలు జరు గుతుందని జిల్లా ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే మారు మూల నియోజకవర్గమైన ధర్మపురి నేరెళ్లలో ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత విద్యార్థులకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భావన. కాగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 75శాతం, పట్టణ విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయించే అవకాశం ఉండడంతో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నవోదయ విద్యాలయం ఎంతగానో ఉపయోగపడనుంది. కాగా నిజామాబాద్ ,పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాలు, ఏర్పాటు చేయాలని ఎంపీల డిమాండ్ కాగా ధర్మపురి నియోజకవర్గ నేరెళ్లలో ఏర్పాటు చేయాలని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు లక్ష్మణ్ కుమార్ తో పాటు పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ కేంద్ర మంత్రులను కలిసి వినతిపత్రం అందజేయగా నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జగిత్యాల లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులను సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించడం తో జోహార్ నవోదయ స్కూల్ ఎక్కడ ఏర్పాటు అవుతుందోనని జగిత్యాల జిల్లా ప్రజలు వేచి చూస్తున్నారు.

కార్యకర్తలు అధైర్య పడొద్దటూ భరోసా

జీవన్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించింది

సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి సేవలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో అవసరం ..

రాబోయే రోజుల్లో ముఖ్యమైన స్థానం లభిస్తుంది జగిత్యాల సమావేశంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీమంత్రి, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించిందని తన సేవలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో అవసరం ఉన్నాయని రాబోయే రోజుల్లో ముఖ్యమైన స్థానం లభిస్తుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోకాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం జగిత్యాలలో కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ప్రభుత్వావిప్ లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి, పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాహుల్గాంధీ , సోనియా గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జీవన్ రెడ్డి రాజకీయ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రాధాన్యత కల్పించానున్నాని వెల్లడించారు.

వచ్చే మార్చి నెలతో జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ పదవికాలం ముగుస్తున్న దృష్ట్యా ఆయన 40 ఏ ళ్ల ప్రజా జీవితాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం, అధిష్టానం ఆలోచిస్తుందని త్వరలో మంచి స్థానం ఇవ్వనుందని చెప్పారు. జగిత్యాల అంటే జీవన్ రెడ్డి అని, తెలంగాణ రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా జీవన్ రెడ్డికి మంచి పేరుందన్నారు.నన్ను రాజకీయాల్లో ప్రోత్సహించి దగ్గరుండి ఎమ్మెల్యే టిక్కెట్ ఇప్పించి ఈ స్థాయిలో కూర్చోబెట్టారని జీవన్ రెడ్డి తండ్రి లాంటివరని లక్ష్మణ్ కుమార్ కొనియాడారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో జీవన్ రెడ్డి సేవలు అవసరమని గుర్తించిందని , కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్య పడొద్దని లక్ష్మణ్ కుమార్ భరోసా కల్పించారు. దీంతో సమావేశంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జై జీవన్ అంటూ నినాదలు చేశారు.

12 గంటల దాటిన తెరుచుకొని వ్యవసాయ కార్యాలయం

మొదటి పేజి తరువాయి..

వివిధ పనుల కోసం గ్రామాల నుండి వచ్చిన రైతులు వ్యవసాయ కార్యాలయ సిబ్బంది కోసం వేచి ఉన్నారు. తాము వివిధ పనుల కోసం ఉదయం నుండి వేచి చూస్తున్నామని, అయినా కార్యాలయ సిబ్బంది మాత్రం రాలేదని రైతులు వాపోతు న్నారు. ఇప్పటికైనా వ్యవసాయ కార్యాలయం అధికారులు, సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చాలని పలువురు కోరుతున్నారు.

గంగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి గ్రామంలో సుతారి గంగారెడ్డి తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి వెంట జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితర నాయకులు ఉన్నారు.

డిసిసిబి పాక్స్ పదవీకాలం పొడిగింపు

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) పాలకవర్గం మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘల (పాక్స్) పాలకవర్గాల పదవీకాలాన్ని 6 నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది...ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు గారు డిసిసిబి చైర్మన్లు సత్తయ్య,రమేష్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,బోజా రెడ్డి,వేంకటేశ్వర రావు మరియు టీజీ క్యాబ్ ఎండీ గోపి ఐఏఎస్ తో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకున్నారు..ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ..సహకార సంఘాల పదవి కాలం పొడగించినందుకు ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి,జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,సీతక్క మరియు కొండా సురేఖ కి,జిల్లా ఎమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు...ఈ ప్రజా ప్రభుత్వంలో సహకార సంఘాలకు అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలు,రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సంఘాల బలోపేతానికి రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని తెలిపారు...

శ్రీ నరసింహస్వామి ఆశీర్వాదం ప్రజలందరి పై ఉండాలి

ప్రభాతవార్త్రీ నరసింహస్వామి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. మండలంలోని దేవునిపల్లి కొద్దరుపాక గ్రామంలోని శ్రీ నంబులద్రీ లక్ష్మీనరసింహ స్వామి ని శుక్రవారం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, శ్రీ గిరి శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య, కందునూరి ప్రకాష్ , పన్నాల రాములు, కుమార్ కిషోర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా లో అంతరాయం

జూలపల్లి,ప్రభాతవార్త:

రేపు అనగా 15022025 శనివారం రోజున ఉదయం 09:00 గం"ల నుండి 10:30గం"ల వరకు జూలపల్లి,కాచాపూర్ విద్యుత్ ఉప కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును.విద్యుత్ ఉపకేంద్రంల మరమ్మత్తుల దృష్టా విద్యుత్ ఉప కేంద్రము పరిదిలో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఏఈ పి.హరీష్ తెలిపారు.

ఘనంగా ప్రారంభమైన శతచండీ మహాయాగం

పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల దంపతులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని జవహర్‌నగర్‌లోని శ్రీశ్రీశ్రీ జయదుర్గా, కనకదుర్గా దేవి దేవాలయంలో శతచండీ మహాయాగం ఘనంగా ప్రారంభం అయ్యింది. దుద్దిళ్ల మనోహర్ అవధాని ఆధ్వర్యంలో శ్రీరాంభట్ల శివ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఈ యాగం నిర్వహిస్తున్నారు. ఈ నెల 14 నుంచి 19 వరకు శతచండీ మహాయాగం పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్నేహలత దంపతులు ఈ పూజల్లో పాల్గొన్నారు. మొదటి రోజు శుక్రవారం ఉదయం విఘ్నేశ్వర పూజా స్వస్తి పుణ్యాహవచనం మంటపరాధన, చండి రుద్ర హోమాలు, సామూహిక లక్ష కుంకుమార్చన, మధ్యాహ్నం చండీ రుద్ర హోమాలు, సాయంత్రం ప్రదోష పూజా మహాహారతి, మంత్ర పుష్ప పూజా కార్యక్రమాలను చేపట్టి, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ పూజల్లో మాజీ మంత్రితోపాటు నాయకులు డాక్టర్ పెంట రాజేష్, కోడి రామకృష్ణ, సట్టు శ్రీనివాస్, కొరె ఓదెలు, శంకర్ తదితరులున్నారు.

డిసిసిబి పాక్స్ పదవీకాలం పొడిగింపు

ప్రభాత వార్త ఎలిగేడు

తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డిసిసిబి ప్రాథమిక వ్యవసాయ సంఘాల ఫాక్స్ పాలకవర్గాల పదవీ కాలాన్ని ఆరు నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది

పెరిగిన పెన్షన్లను వెంటనే అమలు పరచాలి

సిఎంపిఎఫ్ కమిషనర్ టిబిజికెఎస్ వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

11వ వేజ్ బోర్డు కాలంలో పదవీ విరమణ పొందిన కార్మికులకు వెంటనే పెరిగిన పెన్షన్‌ను అమలు పరచాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిఎంపిఎఫ్ కమిషనర్‌ను శుక్రవారం వారు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. జ్యులై 2021 సరైన కాలంలో అమలు కాకపోవడం వలన దాదాపు 3వేల మందికి వేజ్ బోర్డు కాలంలో పెరిగిన జీతానికి అనుగుణంగా పెన్షన్ పెరగకపోవడం వల్ల రిటైర్డ్ కార్మిక కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయని తెలిపారు. వెంటనే పెరిగిన పెన్షన్ అమలుపరచాలని, వారికి రావలసిన 44 నెలల ఏరియర్స్‌ని కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. దీని వల్ల ఒక్కొక్క కార్మికునికి 3 నుంచి 6వేల పెన్షన్ పెరగడమే కాకుండా 1.20 నుంచి 2.30 లక్షల వరకు ఏరియర్స్ వచ్చే అవకాశం ఉందని, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న కుటుంబాలకు ఎంతో ఉపశమనాన్ని గురవుతారని, వెంటనే తగు ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే పెరిగిన పెన్షన్ అమలుపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సంయుక్త కార్యదర్శి బేతి చంద్రయ్య, నరేష్, శంకర్ తదితరులున్నారు.

రాజవీరు కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండలం వార్త విలేఖరి చెరుకు శంకరయ్య తండ్రి రాజవీరు ఇటీవల మరణించగా వారి దశదినకర్మకు హాజరై వారి ఫోటోకి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, కోటంచ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ చైర్మన్ ముల్కనూర్ బిక్షపతి, పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి, బోడకుంట శంకర్, మాజీ సర్పంచ్ గుండేటి మధు యాదవ్,నరేష్, సునీల్ ,కుమార్ వారితో విలేకర్ శంకరయ్య, క్లాస్మేట్స్ తోపాటు వివిధ పార్టీల నాయకులు నాగపురి రవి రామునేని శంకరయ్య, నాయకులు బోడకుంట రాజన్న, బండారి కుమారస్వామి, రాచర్ల రాజేశం, చింతం వెంకటస్వామి, డప్పు మహేష్ మరియు ప్రెస్ మిత్రులు డి రమేష్, దేవేందర్ రెడ్డి,అక్కల నారాయణ, ఎలిగేడు భాస్కర్, మూడెత్తుల శ్రీనివాస్, రాజు ఇరుకుల వీరేశం, రామినేని మృత్యుంజయ్ పని సుదర్శన్ ఇతర విలేకరుల తోపాటు వివిధ పార్టీల నాయకులు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా చెరకు రాజవీరు సంస్మరణ సభ

ఓదెల ప్రభాతవార్త.

ఇద్దరికీ వెలుగులు ప్రసాదించిన నేత్రదాత చెరుకు రాజవీరు సంస్మరణ సభ వారి స్వగృహం ఓదెలలో శుక్రవారం సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అవయవ దానాలపై అవగాహన కల్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రశంస పత్రం అందజేసినారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేత్రదానం చేయడం వలన కొందరి జీవితాల్లో వెలుగులు ప్రసాదించవచ్చని నేత్ర దానానికి సహకరించిన సూత్రాల శ్రీనివాస్, చెరుకు సదయ్య, చెరుకు సదానందం, చెరుకు తిరుపతి, సూత్రాల స్వామి లతోపాటు కొడుకులు వార్త విలేకర్ చెరుకు శంకరయ్య, శ్రీనివాస్ మహేష్ వీరస్వామి పృథ్వి రాజుల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మచారి, సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి సూత్రాల స్వామి, చెరుకు రాజు, సదయ్య, సదానందం, చెరుకు తిరుపతి, ఆవుదుర్తి లక్ష్మయ్య, అవదుర్తి ర్నాకిషన్, పాల్గొన్నారు అదేవిధంగా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులు భార్య లక్ష్మి, కుమారులు కోడండ్లు శంకరయ్య పద్మ, శ్రీనివాస్ కవిత, మహేష్ రాధిక, వీరాస్వామి స్వప్న, పృథ్వీరాజ్ మాధవి మరియు కూతుర్లు అల్లుండ్లు సుజాత శ్రీనివాస్, రాజేశ్వరి సదయ్య,రజితరాజేష్ సహకరించిన బంధు మిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన సలహాదారులు నూక రమేష్,ప్రచార కార్యదర్శి వాసు లు ధన్యవాదాలు తెలిపినారు అనంతరం చెరుకు రాజవీరు మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి పాత్రికేయ మిత్రులు తదితల నాయకులు పాల్గొన్నారు

సతీష్ కు లక్ష రూపాయలు ఎల్ ఓ సీ అంద చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ 14వ వార్డుకు చెందిన సుద్దాల సతీష్ అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స చేసుకునే ఆర్థిక స్తోమత లేక బాధపడుతూ ఉండగా స్థానిక నాయకులు కూతురు శేఖర్ విషయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 1 లక్ష రూపాయల విలువగల ఎల్ ఓ సి మంజూరు చేసి జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో సుద్దాల సతీష్ కు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో పాలేపు రాజేంద్ర ప్రసాద్,కూతురు శేఖర్,సుద్దాల గంగాధర్,ఏనుగుల రాజేందర్,ప్రవీణ్ రావు,రంగు మహేష్,క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ వ్యక్తికి నాలుగు రోజుల జైలు శిక్ష...

. జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి పోలీస్ వారు చిలువకోడూరు గ్రామ శివారులో 2024 సంవత్సరం డిసెంబర్ 28న వాహనాల తనిఖీ చేస్తుండగా లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఆకుల తిరుపతి తండ్రి హన్మంతు అనునతడు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా , అతనికి గొల్లపల్లి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా 550 ఎం జి/120 ఎం ఎల్ రీడింగ్ రావడంతో, మద్యం తాగి వాహనం నడుపుతున్నట్టు తెలియడంతో, తిరుపతిని శుక్రవారంకోర్టులో హాజరుపరచగా కరుణాకర్, స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్, జగిత్యాల గారు నాలుగు రోజుల జైలు శిక్ష విధించడం అయినది. కావున ఎవరైనా మద్యం తాగి వాహనాన్ని నడిపినట్లు అయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని గొల్లపల్లి పోలీసు తెలియజేసినారు.

రైతు కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత.

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త.

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో ఆదే మోహన్ అనే రైతుకు చెందిన పశువుల కొట్టం అగ్ని ప్రమాదానికి గురై కొట్టం లో ఉన్న ఆవు మరియు గడ్డి పూర్తిగా దగ్ధం కాగా సంఘటన స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి రైతు కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చే నష్ట పరిహారాన్ని రైతు కుటుంబానికి తొందరగా అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ

నిరుద్యోగులకు అండగా నిలుస్తాం

ఫీజు రీయింబర్స్మెంట్ .. బకాయిల విడుదలకు కృషి ..

ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం..

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్నూరి నరేందర్ రెడ్డి

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, ప్రభాతవార్త

నిరుద్యోగులకు అండగా నిలుస్తానని, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలకు కృషి లాస్ట్ చేస్తానని పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్నూరి నరేందర్ రెడ్డి అన్నారు. కోరుట్ల పట్టణ జిఎస్ గార్డెన్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన పది నెలల లోపే 56 వేల ఉద్యోగాలను కల్పించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉందని ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు రావడం సంతోషమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల లోపు కరీంనగర్లో ఇంజనీరింగ్ కాలేజ్, లా కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందనన్నారు. రాబోయే నెల రోజుల్లోపు ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డి ఏ లను విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతిపక్షాలు నరేందర్ రెడ్డి పై అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని వాటిని తిప్పి కొట్టే విధంగా కృషి చేయాలన్నారు. గత 24 సంవత్సరాలుగా 12,000 మంది పండిత ఉద్యోగులు ప్రమోషన్లు లేక ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రమోషన్లు కల్పించిందన్నారు. గతంలో కరీంనగర్లో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కోచింగ్ కు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఉచిత సౌకర్యం ద్వారా కామారెడ్డి నిర్మల్ నుండి ఎంతోమంది మహిళలు వచ్చి ఉచిత కోచింగ్ లో సద్వినియోగం చేసుకున్నారన్నారు. త్వరలోనే ప్రైవేటు పాఠశాలలకు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల అయ్యేవిధంగా కృషి చేస్తానన్నారు. తాను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన వెంటనే లైబ్రరీలో డిజిటల్ విధానాన్ని అమలుపరుస్తూ మధ్యన భోజనాన్ని ఏర్పాటు చేస్తానన్నారు అంతేకాకుండా మహిళలకు యువకులకు వేరువేరుగా గదులు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పని చేస్తున్న ప్రభుత్వం కాబట్టి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని కావున రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కోరుట్ల నియోజకవర్గానికి అధికమైన నిధులు మంజూరు చేయించుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. కావున ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. గత ఉమ్మడి రాష్ట్రంలో ఆల్ ఫోర్స్ కళాశాల వల్ల తెలంగాణలో నారాయణ చైతన్య లాంటి కళాశాలలో రాకుండా నరేందర్ రెడ్డి అడ్డుకట్ట వేశారన్నారు నరేందర్ రెడ్డి పై సోషల్ మీడియాలో వస్తున్న కథనాలపై కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ సరైన సమాధానం చెప్పాలన్నారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 9వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని కావున కాంగ్రెస్ పార్టీ నేతలు ఐదుగురు సభ్యులుగా ఏర్పడి ప్రతి పట్టభద్రున్ని తట్టి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించే విధంగా కృషి చేయాలన్నారు. గత 67 సంవత్సరాలు పాలించిన పాలకులు 67 లక్షల అప్పులు చేస్తే కల్వకుంట్ల కుటుంబం గడిచిన 10 సంవత్సరాలలో 7000 కోట్ల అప్పులు చేసిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, టీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం సోగ్రాభి, సిపిఐ నాయకులు చెన్నా విశ్వనాథం,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

మానవాళి మనుగడకు జ్యోతిష్య శాస్త్రమే ఆధారం

జ్యోతిష్య విద్వాన్ బ్రహ్మశ్రీ విరివింటి ఫణి శశాంక్ శర్మ

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల కు చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ శ్యామ్ సుందర్ శర్మ సిద్ధాంతి చే గణించబడిన విశ్వా వసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ గురువారం సాయంత్రం స్థానిక శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో జరిగింది .ఈ సందర్భంగా దైవజ్ఞ శిరోమణి సిద్ధాంత భాస్కర బ్రహ్మశ్రీ ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి గారు మాట్లాడుతూ పంచాంగ గణితం కంటే సనాతనమైన గణితం మరొకటి లేదని అంతరిక్ష ప్రయోగాలకు కూడా పంచాంగ గణితమే ఆధారమని ఆయన అన్నారు. తన శిష్యుడు ఆవిష్కరణలో పాల్గొనడం గర్వంగా ఉందని శ్యామసుందర్ శర్మ కు దైవజ్ఞ, సిద్ధాంతరత్న బిరుదును ఇవ్వనైనదని ఆయన తెలిపారు. కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితులు స్వర్గీయ పాలెపు వెంకటరాజయ్య శాస్త్రి స్మారక పురస్కారమును జ్యోతిష్య విద్వాన్ బ్రహ్మశ్రీ విరివింటి ఫణి శశాంక శర్మ గారికి పాలెపు రాజేశ్వర శర్మ, వారి కుటుంబ సభ్యులు అందించారు. ఫణి శశాంక శర్మ ..జ్యోతిర్విద్యా రత్నాకర అనే బిరుదుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఫణి శశాంక శర్మ గారు మాట్లాడుతూ జ్యోతి శాస్త్ర మూలాలు తెలియకుండా జ్యోతిష్యం చెప్పడం దోషమని తెలిపారు. పంచాంగ గణితం చేయడం అనేక అంశాలతో కూడుకున్నదని నిరంతర సాధన అవసరమని ఆయన తెలిపారు .అలానే శృంగేరి జగద్గురువుల ఆశీస్సులు పొందిన శ్యామసుందర సిద్ధాంతి గారి పంచాంగం ఈ ప్రాంతంలో ప్రాచుర్యంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన శృంగేరి శారదాపీఠం ఉభయ రాష్ట్రాల సంచాలకులు బ్రహ్మశ్రీ పసర్లపాటి బంగారయ్య శర్మ మాట్లాడుతూ జ్యోతిష్యం మూఢనమ్మకం కాదని ఆధ్యాత్మికతకు అభ్యున్నతికి పరమార్థ సాధనకు జ్యోతిష్య శాస్త్రమే మూలం అని అన్నారు... పంచాంగ విశిష్టతను గురించి చెప్తూ దృక్ సిద్ధాంతం పూర్వ సిద్ధాంతం విశిష్టతను వివరించారు. బ్రాహ్మణ సేవా పరిషత్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ పాలెపు రామకృష్ణ శర్మ మాట్లాడుతూ శ్యాంసుందర్ శర్మగారు పంచాంగం రూపొందించడం కోరుట్ల పట్టణానికి గర్వకారణం అని అన్నారు .ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా పరిషత్ ఆధ్వర్యంలో శ్యాంసుందర్ సిద్ధాంతి గారిని ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీభట్ల దత్తాత్రేయ శర్మ, బ్రాహ్మణ సేవా పరిషత్ గౌరవ అధ్యక్షులు సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్య, ప్రధాన కార్యదర్శి కలకుంట్ల నితిన్ ,ఆర్థిక కార్యదర్శి స్వరాజ్, రామకృష్ణ శాస్త్రి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

నిస్వార్థ సేవలో నీలం గంగాధర్

సేవలో వున్నా తృప్తి వేరే దేంట్లో లేదని నమ్ముతాడు

మేడిపల్లి, ప్రభాతవార్త

మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన నీలం గంగాధర్ ప్రజలకు సేవ చెయ్యడంలో ముందున్నాడు. ఆరోగ్యం సహకరించని పేషంట్ల కోసం స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి హాస్పిటల్ బిల్లు కోసం, చనిపోయిన వ్యక్తి పిల్లలకు, కుటుంబానికి అండగా డబ్బులు జమచేసి ఇవ్వడం లాంటి కార్యక్రమంలో ముందు నిలుస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. ఊరిలో ఇప్పటివరకు కాన్సర్ బాధితుడు సోన్నాయిలా దేవయ్య కు, చిట్యాల రమేష్ హాస్పిటల్ బిల్లు చెల్లించడం, కుత్తలా నరేష్ కుటుంబానికి, జక్కుల రజిత చనిపోగా వారి భర్త ద్యారా పిల్లలకి సహాయంగా 22000 సహాయం చెయ్యడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టాడు. వీటితో పాటు దైవకార్యక్రమాల్లో తనవంతు గా సేవ చేయడం లాంటివి తన లో ఒక కోణం మాత్రమే. శుక్రవారం రజిత కుటుంబానికి అండగా నిలువగా, గ్రామంలో చేసిన కొన్ని సేవకార్య క్రమాలు, సహాయం చేయడంతో గ్రామ ప్రజలు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స్ పరిశీలన

కోరుట్ల టౌన్, ప్రభాత వార్త

పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో పట్టణం లోని గడి బురుజు ప్రాంతంలో గల భాష్యం, విశ్వ శాంతి హై స్కూల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీరాం కిషన్, ఎక్కల్ దేవి బాలాజీ గంగాధర్, జోగిన్పల్లి కృష్ణ మోహన్ లు విద్యార్థుల ఫార్మేటివ్ మార్కుల పరిశీలించి మార్చ్ లో జరిగే పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఒత్తిడికి లోను కాకుండా చదువుతూ జగిత్యాల జిల్లా ను ఉత్తీర్ణత లో ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, అడ్వైసర్ చీటీ సత్యంరావు, ప్రిన్సిపాల్ కొండబత్తిని కిరణ్ పాల్గొన్నారు.

కోరుట్ల కోర్టులో న్యాయవాదుల విధుల బహిష్కరణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

రంగారెడ్డి జిల్లా కోర్టు 9వ మెట్రోపాలిటన్ జిల్లా జడ్జిపై నేరస్థుడు దాడికి పాల్పడిన సంఘటనను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త న్యాయవాదుల విధుల బహిష్కరణ చేయాలనే పిలుపు మేరకు శుక్రవారం కోరుట్ల కోర్టులో బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్, కోశాధికారి చిలువేరి రాజశేఖర్, సురేష్, రఘు, సత్యం, శ్రీనివాస్,గంగాధర్, అమరెందర్ రావు, నరేందర్, గణేష్, ప్రేమ్, వివేక్, నవీన్, రమేష్, విజయ్ సాయి, అల్లె రాము, ఉమా,దీప న్యాయవాదులు పాల్గొన్నారు.

ఘనంగా బీర్పూర్ నరసింహస్వామివారి వనమహోత్సవం కార్యక్రమం..

.ప్రభాతవార్త బీర్పూర్

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున స్వామివారి వనమహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వన మహోత్సవం కార్యక్రమంలో స్వామి వారికి పూజారి కార్యక్రమాలు

నిర్వహించి స్వామివారు వనవిహారానికి తీసుకొని వెళ్లడం జరిగింది వనవిహారనికి స్వామివారు వివాహమాడిన చెంచులక్ష్మి నీ తీసుకొని వెళ్లి వనంలో గజవాహనంపై విహరిస్తూ విశ్రాంతి వనాధి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు భక్తులందరికీ సమాజంలో వనాలు ప్రకృతి చెట్ల యొక్క ప్రాముఖ్యతను తెలియజెప్పుతూ చెట్టును నాటి చెట్టును పూజిస్తూ వనదేవతను పూజించి వనవిహారంగా ఉంచి నరసింహస్వామి వారు గుట్ట పైకి విచ్చేయడం జరుగుతుంది. స్వామివారి వనవిహార కార్యక్రమం ప్రధాన అర్చకులు వోద్దిపర్తి సంతోషాలు, చిన్న సంతోష్ ఆచార్యులు, మధు కుమార్ ఆచార్యులు, హేమంత్ ఆచార్యులు, సంజయ్ ఆచార్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే డి సి సి జిల్లా డైరెక్టర్ రామచంద్రరావు, మాజి దేవాదాయ చైర్మన్ సామ్రాట్, అడవిశాఖ అధికారులు శ్రీనివాస్, కిరణ్, ప్రకాష్, నవీన్, మరియు వివిధ గ్రామాల ప్రజలు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చీ

నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తానన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో గురువారం రోజున రైతు ఆదే మోహన్ కు చెందిన పశువుల కొట్టం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై కొట్టం లో ఉన్న ఆవు పశుగ్రాసం పూర్తిగా కాలిపోగా

స్థానిక నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సంఘటన స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి రైతును వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తానని ఎమ్మార్వో ఇతర అధికారులతో మాట్లాడడం జరిగింది అని అండగా నిలుస్తామని భరోసా ఇచ్చిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ వారి వెంట మాజీ సర్పంచ్ అంకం సతీష్ చిత్తారి మల్లారెడ్డి అరిగెల మహేష్ నాగులపల్లి రవి అనుపురపు రాజ గౌడు ఇగోలపు శ్రీను జాగిరి వినోద్ దొనకొండ అశోక్ నలువాల రాజన్న సట్ట జలపతి గుడ్ల లక్ష్మీనారాయణ కుమార్ కందుల శేఖర్ తాండ్ర జగదీశ్ అనుమల్ల విజయ్ అరె లింగారెడ్డి ధర్మారం మాజీసర్పంచ్ బుర్ర నారాయణ గౌడ్ మాజీ యం పి టిసి గిద్దె శంకర్ దనేశ్వర్ రావు గ్రామ ప్రజలు ఉన్నారు

కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కడెం తిరుమలేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించగా శుక్రవారం రోజున జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో తిరుమలేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట గ్రామ నాయకులు రాజేష్ సురేష్ మోహన్ రెడ్డి సాగర్ గంగారాం రాకేష్ రాజు శేఖర్ తదితరులు ఉన్నారు.

పాలాసలో గొర్రెలకు షీప్ పాక్స్ అమ్మ తల్లి టీకాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాసలో పశు వైద్య పశుసంవర్ధక శాఖ జిల్లా ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో గొర్రెల షిప్ పాక్స్ అమ్మ తల్లి టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో భాగంగా పొలాస గ్రామంలో శుక్రవారం 587 గొర్రెలకు అమ్మ తల్లి పోచమ్మ టీకాలు వేశారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ ఆఫీస్ సబార్డినేట్ అనిత గొల్ల యాదవ రైతులు బక్కన్న కాసరపు రాజలింగు దుబ్బయ్య మల్లయ్య భీమయ్య లింగయ్య పాల్గొన్నారు

అప్పుల బాధతో భార్యాభర్తలు ఆత్మహత్య యత్నం ,భార్య మృతి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ బాలపల్లి గ్రామ శివారులో భారతపు శ్రీనివాస్ వయస్సు 36 సంవత్సరాలు తండ్రి పేరు శంకరయ్య భారతపు జల వయస్సు 43 సంవత్సరాలు భర్త పేరు శ్రీనివాస్ అను భార్యా భర్తలిద్దరూ తేదీ 28 మంగళవారం జనవరి 2025 నాడు మధ్యాహ్నం సమయంలో అప్పుల బాధలతో భార్యాభర్తలిద్దరూ తన వ్యవసాయ పొలం బాలపల్లి గ్రామ శివారులో గుర్తుతెలియని పురుగుల మందు తాగడంతో వారి కొడుకు భారత గణేష్ ఆస్పత్రికి తరలించగా ఫిబ్రవరి 14 శుక్రవారం రోజున ఉదయం 8 52 గంటలకు చికిత్స పొందుతూ భారతపు జల ఆసుపత్రిలో మరణించింది దీనిపై కొడుకు భరత్ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త.

జగిత్యాల మండలం రూరల్ గ్రామం తిమ్మాపూర్ గ్రామానికి కడెం తిరుమలేష్ 37 సంవత్సరాలు గత మంగళవారం రోజున సాయంత్రం పొలం పనులు ముగించుకొని తన టీవీఎస్ స్పోర్ట్స్ మోటార్ సైకిల్ పై వెళుతుండగా ప్రమాదవశాత్తు మోటర్ సైకిల్ అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో తలకు గాయాలు అయి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆసుపత్రిలో శుక్రవారం రోజున మరణించాడు అతని భార్య అని కడెం రాణి దరఖాస్తు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులుసబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్ సధాకర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

మరమ్మత్తుల దృశ్య విద్యుత్ అంతరాయం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త.

జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాలలో శని వారం రోజున ఉదయం 09 గంటల నుండి 12 గంటల వరకు 33/11 కె వి సబ్ స్టేషన్ అంతర్గమ 33/11 కె వి సబ్ స్టేషన్ తాటిపల్లి లలో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది అని కావున అంతర్గమ ఒడ్డెర కాలని అంబేరిపేట తాటిపల్లె గ్రామాలలో అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 33/11 కె వి సబ్ స్టేషన్ ఫలగల్ లో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది కావున చలగాల్ మెరపల్లె చెర్లపల్లి గ్రామాలలోని లోని విద్యుత్తు వినియోగ దారులు సహకరించగలరు అని దొంతి శ్రీధర్ అసిస్టెంట్ ఇంజినీర్ చెల్గెల్ ఒక ప్రకటనలో తెలిపారు

బీర్పూర్ మండలంలో ప్రశాంతంగా మాల మహానాడు బందు..

ప్రభాతవార్త బీర్పూర్.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తెలంగాణ బందుకు పిలుపునిచ్చిన మాల మహానాడు నాయకుల ఆదేశం మేరకు బీర్పూర్ మాల మహానాడు నాయకులు ఆధ్వర్యంలో ప్రశాంతంగా బంధు నిర్వహించినట్టు మాల మహానాడు అధ్యక్షులు బేరా అశోక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెర అశోక్ ,ఉపాధ్యక్షులు ఉయ్యాల కిషన్, బందేల కిషన్, భేర సతీష్, కనుక వికాస్, సరదా వాసు, అశోక్, కుంభాల సలీసా మరియు మండలంలోని వివిధ గ్రామాల మాలమహానాడు సంఘాల ఆధ్వర్యంలో యువకులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఏడాదిలోనే 56 వేల ఉద్యోగాల కల్పించాం..

గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రకాల నష్టం మొదటి ప్రాధాన్యత

ఓటువేసి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

జగిత్యాల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా శుక్రవారం జగిత్యాలలోని పొన్నాల గార్డెన్లో పట్టభద్రులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపు పై పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు.సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే దాదాపు 56 వేల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందన్నారు.గత 10 ఏళ్ల బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగాలు కల్పించిన పాపాన పోలేదని విమర్శించారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ గడపగడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి మన ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు వివరించి పట్టభద్రుల ఓట్లు అడగాలని సూచించారు.గత ఎన్నికల్లో ఎలా కష్టపడ్డారో అదే విధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం మనందరం కష్టపడి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను, నాయకులను వారు కోరారు.ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రతిష్టను ఇనుమడింపజేయడానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నా గెలుపు నాంది కావాలనిచెబుతూ , మొదటి ప్రాధాన్యత ఓటు వేసినన్ను ఎమ్మెల్సీగా గెలిపించాలని పట్టభద్రులను నరేందర్ రెడ్డి కోరారు. నేను జగిత్యాల జిల్లా వాసిని అంటూ జగిత్యాల జిల్లాకు చెందిన జీవన్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీగా ప్రాతినిద్యం వహిస్తున్నారని అలాగే ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ జగిత్యాల జిల్లా వాసులకే వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ నరేందర్ రెడ్డి కోరారు. జగిత్యాల పేరును తాను నిలబెడుతానని స్పష్టం చేశారు. విద్యా హబ్ గా మారుస్తానని, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల కోసం కృషి చేస్తానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నరేందర్ రెడ్డి విజయం సాధిస్తారని తెలిసిన ప్రతిపక్షాలు ఎలాగైనా నన్ను ఓడించాలని లక్ష్యం పెట్టుకుని సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారం చేస్తున్నారని దీన్ని పూర్తిగా ఖండిస్తున్నానని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, కొత్త మోహన్,గాజంగి నందయ్య,మహంకాళి రాజన్న, బండ శంకర్,గాజుల రాజేందర్, అల్లాల రమేష్ రావు,దుర్గయ్య, నక్క జీవన్,జున్ను రాజేందర్, మాసర్తి రమేష్, మన్సూర్,బీరం రాజేష్,నేహాల్, పరీక్షిత్ రెడ్డి, స్వామిరెడ్డి, ముఖేష్ ఖన్నా,చిట్ల అంజన్న, పుప్పాల అశోక్, ధర రమేష్, బెత్తపు లక్ష్మణ్, తాండ్ర సురేందర్, బొల్లి శేఖర్, పిప్పరి అనిత, గోపు మాధవి, చిట్ల లత, హనుమండ్ల జయశ్రీ, సుభాష్, జితేందర్, రాంచంద్రారెడ్డి,గోళ్ళ తిరుపతి, అంకతి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి లో విధులు బహిష్కరించిన న్యాయవాదులు

మెట్ పల్లి, ప్రభాతవార్త:

రంగారెడ్డి జిల్లా కోర్టులో హత్యాయత్నం కేసులో నేరస్తుడు రంగారెడ్డి జిల్లా మహిళా న్యాయమూర్తి పై చెప్పు విసిరిన ఘటనను నిరసిస్తూ..మెట్ పల్లి లో శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించినట్లు మెట్పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరణ్ సింగ్ అనే నిందితుడు ఓ వ్యక్తిపై తల్వార్ తో దాడి చేసి హత్య చేసేందుకు యత్నించిన ఘటన రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా 9వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి హరీష యావజీవ కారాగారశిక్ష విధించడం జరిగిందని, మరో హత్య కేసులో పోలీసులు జైల్లో ఉన్నటువంటి కరణ్ సింగ్ నిందితున్ని కోర్టులో హాజరుపరచగా అకస్మాత్తుగా చెప్పు విసురగా ఆ చెప్పు జడ్జికి తగలకుండా పక్కనే పడిపోయిందని తెలిపారు.దీంతో వెంటనే నిందితుడు కోపంతో నాకే యావ జీవ కారాగార శిక్ష వేస్తారా అంటూ దుర్భాషలాడం మొదలుపెట్టాడని దాంతో మరో కేసులో మూడవ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఎదుట నిందితున్ని

హాజరు పరచగా అతను అక్కడ న్యాయవాదులను కూడా దూషించడం జరిగిందని, కరణ్ సింగ్ పై వెంటనే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని మెట్పల్లి న్యాయవాదుల సంఘం డిమాండ్ చేయడంతో పాటు, ఘటనను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కోర్టు విధులను బహిష్కరించినట్లు తెలంగాణ ఫెడరేషన్ న్యాయవాదుల సంఘం అధికార ప్రతినిధి పుప్పాల లింబాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు కే శ్రీనివాస్, వెంకటస్వామి, రాజ్ మహమ్మద్, ఒజ్జెల శ్రీనివాస్, యుద్ధ వీర్, అలాల సత్యనారాయణ, భానుమూర్తి, మధుసూదన్ రెడ్డి, శేఖర్ ,జగన్, సుధాకర్, గంగాధర్, రాజారెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, రామ్ రెడ్డి, ప్రవీణ్ ,సుదర్శన్, నర్సా గౌడ్, అశోక్, మహిళా న్యాయవాదులు స్రవంతి, మానస, కావేరి, శ్రీలేఖ, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయాన్ని గ్రామ కమిటీకి అప్పగించాలి

దేవాదాయ శాఖ మంత్రి కి విన్నవించిన ఎమ్మెల్యే సంజయ్.

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామంలో గల పురాతన ఎల్లమ్మ ఆలయాన్ని ఎండోమెంట్ నుండి గ్రామ కమిటీకి అప్పగించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం హైదరాబాద్ లో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసి పలు సమస్యలు తెలియచేసి, ఎల్లమ్మ దేవాలయాన్ని గత 100 సంవత్సరాలుగా గ్రామ కమిటీ వారు పర్యవేక్షిస్తున్నారని,ఇట్టి దేవాలయాన్ని ఎండోమెంట్ లోకి తీసుకోవడం సరైన నిర్ణయం కాదని, ఇట్టి విషయాన్ని పునరాలోచించి గ్రామ కమిటీకి అప్పజెప్పాలని కోరారు.అలాగే ఇట్టి విషయంపై వెల్లుల్ల గ్రామస్తులంతా కలిసి ధర్నా నిర్వహించిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి,ఈ విషయమై స్పందించి వెల్లుల్ల దేవాలయాన్ని గ్రామ కమిటీకి అప్పజెప్పాలని దేవాదాయ శాఖ మంత్రి కి విన్నవించారు.

మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ నియామకం

మేడిపల్లి, ప్రభాతవార్త

మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గా మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన డప్పు ప్రేమ్ సాగర్ ను మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి నియమించి నియామక పత్రం అందజేశారు. అనంతరం రమేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మాజీ ఎంపీపీ మాకిలి ఇజ్రాయిల్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మేధారి లాజర్, మాజీ సర్పంచ్ రాజగౌడ్, ముస్కేం జలంధర్ గౌడ్, చిట్యాల రాజేష్, ఎండి జాఫర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వరద కాలువలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి గ్రామమైన రాజేశ్వర రావు పేట గ్రామ శివారులో గల వరద కాలువలో పంప్ హౌస్ వద్ద గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై అనిల్ తెలిపారు. మృతదేహం వయసు దాదాపు 50 సంవత్సరాలు, లేత వంకాయ రంగు చొక్కా, నలుపు రంగు పాయింటు ధరించి కొంత తెలుపు గడ్డం ముఖం నలుపు రంగు ఎత్తు అందాల 5.6 ఆనవాళ్ళతో మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తుపట్టితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

వైభవంగా లక్ష్మినరసింహస్వామి కళ్యాణం

మెట్ పల్లి అర్బన్, ప్రభాతవార్త:

పట్టణంలోని లక్ష్మినృసింహ ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది.కార్యక్రమంలో భాగంగా అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు . అనంతరం తీర్థ ప్రసాదం ,అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పరిమి నర్సయ్య, గంగపుత్ర సంఘ అధ్యక్షులు ఆర్మూర్ నరేందర్ , వాల్గోట్ పురుషోత్తం, ఆర్మూర్ రాజేష్, ప్రోహార్ హేమాచందర్, గుండు నాగేష్ ఆర్మూర్ పోచయ్య, నరేష్ ,లక్ష్మణ్ ప్రవీణ్, తోపారపు నాగయ్య, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పరిధిలో వన మహోత్సవం

మెట్పల్లి టౌన్, ప్రభాతవార్త:

మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రేగుంటలో నర్సరీని పరిశీలించారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. వచ్చే వర్షాకాలంలో మొక్కలు నాటడానికి బ్యాగ్ ఫీలింగ్స్ చేయడం జరుగుతుందని తెలిపినారు. నర్సరీలో ఉన్నటువంటి మొక్కలను పరిశీలించి ఆ మొక్కలకు వాటర్ పట్టడాన్ని పరిశీలించి, వచ్చే ఎండాకాలం దృశ్య మొక్కలకు నీడ ఉండేందుకు గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, నర్సరీలో ప్రతిరోజు మొక్కలకు నీరు పోయవలెనని, పిచ్చి గడ్డిని ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు , ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, జూనియర్ అసిస్టెంట్ విజయ్,ముజీబ్, అనిల్, నిజాం, అశోక్, నరేష్ హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

మాల వర్గీకరణ కు నిరసనగా మండల బంద్

మెట్పల్లి,ప్రభాతవార్త:

మెట్పల్లి ,మండల మాల సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ మాలలకు వర్గీకరణ వల్ల జరిగే నష్టం వివరాల తో పట్టణంలోని పార్క్ లో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం పూలమాల వేశారు. అనంతరం మెట్పల్లి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. అనంతరం వారి డిమాండ్లను తెలియజేస్తూ 2011 తర్వాత నుండి పెరిగిన మాల జనాభా లెక్కలు తీయకపోవడం అలాగే షమీం అత్తర్ కమిషన్ రిపోర్టును బహిర్గతం చేయకుండా వర్గీకరణ చేయడం అలాగే దళిత బంధు ఇతర ఎస్సీ కార్పొరేషన్ పథకాల వల్ల ఎవరికి ఎంత లాభం జరిగింది సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం ఏంపరికల్ డాటా సేకరించకుండానే వర్గీకరణ చేయడం వల్ల అన్యాయం జరిగిందని , తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్ సమగ్ర సర్వే బహిర్గతం చేయలేదని , ఎస్సీ జనాభా కుల గణన చేయాలని డిమాండ్ చేస్తూ అలాగే ఎస్సీలకు పంజాబ్ తరహా 22 శాతం రిజర్వేషన్ పెంచాలని ఎస్సీ మాల కార్పొరేషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలకు అధిక నష్టం జరుగుతుంది కావున ప్రభుత్వం ఆలోచించాలని అన్నారు, దాసరి బాబు ,పొట్ట రాజేశ్వర్, గోరు మంతుల మారుతి,నేరేళ్ల లక్ష్మణ్, నేరేళ్ల శ్రీనివాస్, నేరేళ్ల శ్రీధర్, నేరేళ్ల సృజన్, పసుల సుమన్, రాస మల్ల సురేష్, కారం రాజయ్య ,సాగర్, బాల్క రాజేందర్, బురం శ్రీధర్, బక్కూరి మధు, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు అండగా ఉంటా

మెట్ పల్లి, ప్రభాతవార్త:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనఅండగా వుంటానని కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. మెట్ పల్లి పట్టణంలోని వెంకట రెడ్డి గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని పట్టభద్రుల ముఖ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ ముఖ్య సమావేశానికి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు అధ్యక్షతన జరుగగా..ఈసమావేశంలో జువ్వాడి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని, అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ అని పట్టా బద్రుల సమస్యల పరిష్కారానికి నరేందర్ రెడ్డి పట్టుదలతో కృషి చేస్తారని, ఎంతోమంది పట్టభద్రులకు ఉపాధి కల్పిస్తున్నారని, దాదాపు 5000 మంది వరకు ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల్లో ఉన్నారని వారికి పట్టభద్రుల సమస్యలు అవగాహన ఉందని, తప్పకుండా మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రుల తరపున గెలిపించాలని కోరారు . ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఒకసారి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వండి మీ సమస్యలు ముందుండి పరిష్కరిస్తారని మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు తనకు వేసి గెలిపించాలని మీ సమస్యల కోసం పరిష్కరిస్తారని, నాపై నమ్మకం పెట్టి నాకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి గెలిచి కానుకగా ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిపిరెడ్డి అంజిరెడ్డి, మాజీ జెడ్పీసీలు ఆకుల లింగారెడ్డి,ఎలాల జలపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, బోర్గం రాజు, ఎర్రోళ్ల హన్మాండ్లు, తదితరులున్నారు.

15 రోజులలో డీ.ఈ.ఈ.టీ యాప్‌లో విద్యార్థులు నమోదయ్యేలా చర్యలు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీఈఈటీ) లో విద్యార్థుల వివరాల నమోదుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డీఈఈటి యాప్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీఈఈటీ) ను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని, ఇందులో నమోదైతే విద్యార్థులకు ఉన్న నైపుణ్యాల అర్హత ప్రకారం ప్రైవేట్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాల వివరాలు తెలుస్తాయని, నిరుద్యోగులకు పరిశ్రమలకు వారధిగా ఇది పనిచేస్తుందని అన్నారు. ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఇతర ఉపాధి కోర్సులు చదివిన విద్యార్థులు డీఈఈటీ లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా ప్రభుత్వ , ప్రైవేటు రంగంలో ఉపాధి పొందే అవకాశాలు మెరుగు అవుతాయని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో ఉన్న ఐటిఐ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

పాసైన విద్యార్థుల వివరాలను 15 రోజులలో డీ.ఈ.ఈ.టి లో నమోదయ్యేలా చూడాలని అన్నారు. ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు , ఇతర ఉపాధి కోర్సుల కళాశాలలో, ఎంబీఏ కాలేజి విద్యార్థులు కూడా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రైవేట్ రంగంలోనే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే నోటిఫికేషన్ లో అర్హత కలిగిన ఉద్యోగాల వివరాలు కూడా విద్యార్థులకు చేరవేసేందుకు డీఈఈటీ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో జి.ఎం ఇండస్ట్రీ హనుమంతు , అధికారులు భారతి, లక్ష్మణ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

కాటమయ్య రక్షా కిట్టుతో గౌడన్నలు సురక్షితం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట

గౌడన్నలు ప్రమాదాలకు గురి కాకుండా ఉండటానికి కాటమయ్య రక్షా కిట్టు ఎంతో ఉపయోగపడుతుందని ఆబ్కారీ సిబ్బంది శ్రీనివాస్ ,నరేందర్ పేర్కొన్నారు .మండలంలోని ముస్కానిపేట , రహీంఖాన్‌పేట , వంతడుపుల గ్రామాలలో గీతా కార్మికులకు శుక్రవారం కాటమయ్య రక్ష కిట్ గూర్చి అవగాహన నిర్వహించారు .తాటి చెట్టు ఎక్కేప్పుడు ఏ విధంగా ఉపయోగించా లో శిక్షకులు గీత కార్మికులకు వివరించారు. గత కొంత కాలంగా గౌడ సోదరులకు వృత్తి రీత్యా ప్రమాదాలకు గురి అవుతున్న దృష్ట్యా ప్రభుత్వం చొరవ తీసుకుని వృత్తిని నిర్వహించే గౌడన్నలకు కిట్టు అంద జేస్తున్నట్లు తెలిపారు. దిన దిన గండంగా తమ కుల వృత్తిని నిర్వహిస్తేనే పొట్ట గడిచే కుటుంబాలు అనేకం కావడముతో తప్పని పరిస్థితిలో ఎండనక వాననకా గౌడ సోదరులు పడుతున్న బాధలు వర్ణనాతీతం . ప్రభుత్వం చొరవ తీసుకుని అన్ని గ్రామాల్లో ఉన్న గౌడ కుల వృత్తి నిర్వహించే సోదరులకు కాటమయ్య రక్ష కిట్టును అంద జేయాలని మండల గౌడ సంఘ సభ్యులు కోరుతున్నారు . దాదాపు 50 మంది గౌడ సోదరులు శిక్షణలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో శిక్షకులు జాగిరి అంజయ్య గౌడ్, పొన్నం వెంకటేశం గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ , గౌడ సంఘాల అధ్యక్షులు కొయ్యడ రాజయ్య గౌడ్ , అంజయ్య గౌడ్ , నాగుల చంద్రయ్య గౌడ్ , సార శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

వల్లంపట్ల లో పశు వైద్య శిబిరం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ కరీంనగర్ గారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వ హించారు . శిబిరంలో సిబ్బంది పశువులకు గర్భకోశ వ్యాధి , ఎద పరీక్షలు నిర్వహించారు. దూడలకు నట్టల మందులు వేశారు . పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సిబ్బంది సూచించారు .వ్యవసాయ ముతో పాటు పాడి పరిశ్రమ రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు . ప్రతి రైతు ఒక పశువును పెంచినట్లైతే పాల ఉత్పత్తితో పాటు సాగు భూమికి పశువుల ద్వారా వచ్చే పేడ ఉపయోగమన్నారు . ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య సహాయకులు లచ్చయ్య , గ్రామ పాల కేంద్రం అధ్యక్షుడు మల్లేశం , గోపాలమిత్ర సూపర్ వైజర్ రాములు, గోపాల మిత్రులు జంగిటి రమేష్ , రాజయ్య , రంజాన్ , రైతులు పాల్గొన్నారు.

పొత్తూరు లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు గ్రామంలో శుక్ర వారం సిసి రోడ్డు పనులను ప్రారంభించారు . మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి ప్రారంభించారు . ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యం నిమిత్తం రోడ్డును ఏర్పాటు చేస్తున్న ట్లు తెలిపారు . వార వారం జరిగే కూర గాయల సంతలో ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సత్వరమే సిసి రోడ్డు పనులు ప్రారంభించామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఇరుమల్ల నర్సయ్య , నాయకులు శ్రీకాంత్ , బండారి పర్శరాములు , నరేష్ గౌడ్, ర్యాగటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు .

అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట

జిల్లా పరిషత్ పాఠశాల గాలిపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పిఎస్ , యుపిఎస్ పాఠశాలలకు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు శుక్రవారం పద్యాల పఠన పోటీ నిర్వహించారు . ఎంపీపీ ఎస్ కందికట్కూర్ ఎస్సీ కాలనీ పాఠశాల వేదికగా నిర్వహించిన తెలుగు శతక పద్యాల పఠన పోటీ లలో విద్యార్థులు ఉత్సాహంతో పద్యాలు పాడి అత్యంత ప్రతిభ చూపారు . కందికట్కూర్ పాఠశాల విద్యార్థులు శాన్విక , అనన్య, శ్రీమాన్విత ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచారు . కార్యక్రమానికి మండల విద్యాధికారి సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, గాలిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం . పావని ముఖ్య అతిథులుగా పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి ,లక్షీమీనారాయణ ,రాజశేఖర్ రెడ్డి ,ఉషశ్రీ ,స్వప్నరాణి , రవీందర్ , రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు .

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తి రిమాండ్

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను శుక్రవారం పట్టుకొని వ్యక్తిని రిమాండ్ చేసినట్లు ఎసై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.మండలములోని నర్సక్కపేట గ్రామం శివారు లో గల బిక్క వాగు నుండి గన్నేరు వరం మండలం చొక్కారావు పల్లె కు చెందిన కాంపల్లి రవి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను సాయంత్రం సమయములో నర్సక్కపేట శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించామన్నారు .అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై చట్ట రీత్యా చర్యలు తప్పవని ఎసై హెచ్చరించారు .

సిరిసిల్ల వార్త

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించాలి

జిల్లా వైద్యాధికారి రజి త

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి రజిత డాక్టర్లకు సూచించారు. శుక్రవారం ఆర్.బి.ఎస్.కే. సిబ్బంది తో కంటి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డా రజిత మాట్లాడుతూ రాజన్న సిరిసిల్లా జిల్లాలో ఉన్న ప్రభుత్వ స్కూల్స్ , అంగన్వాడి లలో ఉన్న పిల్లలకి కంటి పరీక్షలు నిర్వహించి ఎవరికైనా లోపాలను గుర్తించినట్లయితే వారిని జిల్లా ప్రధాన ఆసుపత్రి సిరిసిల్లా మరియు ఏరియా ఆసుపత్రి వేములవాడ లో చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంటి అద్దాలు అవసరం ఉన్న విద్యార్థులకు అందజేయాలని తెలిపారు. ఈ సమావేశములో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా సంపత్ ఆర్బిఎస్ కే ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ నయీమ జహా ,ఆర్ బిఎస్ కే సిబ్బంది పాల్గొన్నారు.

తాటి చెట్టు నుండి జారీ గౌడన్నకు తీవ్ర గాయాలు

ప్రభాతవార్త , ఇల్లంతకుంట

తాటి చెట్టుపై నుండి జారీ తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది . మండలంలోని ముస్కాన్ పేట గ్రామానికి చెందిన బెజవాడ శ్రీనివాస్ రోజు లాగానే శుక్రవారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కడానికి వెళ్ళాడు . తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదానికి గురి కావడముతో తీవ్ర గాయాలయ్యాయి .వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు .తీవ్ర గాయాలపాలైన శ్రీనివాస్ ను ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం సభ్యులు కోరారు .

ఘనంగా సంజీవయ్య జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త

పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 125వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సంజీవరెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ పూలమాల వేసి ఘనమైన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగుల సత్య నారాయణ, కామన్ వనిత, స్వరూప తదితరు నాయకులు పాల్గొన్నారు. టిఆర్ఎస్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో దామోదర సంజీవయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విగ్రహానికి పట్టణ అధ్యక్షుడు జిందన్ చక్రపాణి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సంజీవయ్య విగ్రహ కమిటీ అధ్యక్షులు మాల మహానాడు జాతీయ నాయకులు రాగుల రాములు అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడగట్ల మురళి తదితరులు పాల్గొన్నారు

న్యాయమూర్తులకు భద్రత లేకుండా పోయింది..

సీనియర్ న్యాయవాది శ్రీనివాస్..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

న్యాయ విచారణపై ఆదేశాలిచ్చే న్యాయ మూర్తులకు సైతం భద్రత లేకుండా పోయిందని సీనియర్ న్యాయవాది బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్ అన్నారు. హైద్రాబాద్‌లో మహిళా న్యాయమూర్తిపై ఓ నిందుతుడు బహిరంగ కోర్టులో దాడికి పాల్పడడాన్ని శుక్రవారం న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. అందుకు నిరసనగా విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ కరుడుగట్టిన నేరస్తుల కేసులు నిత్యం విచారించే జ్యూడిషియల్ అధికారుల భద్రత కోసం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. గురువారం ఓ కేసు విచారణ జరుపుతున్న ఎల్‌బినగర్ సెషన్ కోర్టు జడ్జిపై నిందితుడు దాడి చేయడం న్యాయవ్యవస్థకు మాయని మచ్చగా అభివర్ణించారు. దాడి చేసిన నిందితుడికి గతంలో యావజ్జీవ కారాగార శిక్ష విధించగా, అదే వ్యక్తి ఇతర క్రిమినల్ కేసును విచారిస్తున్నప్పుడు నిందితుడు అకస్మాత్తుగా బహిరంగ కోర్టులో జడ్జిపై దాడి చేసి, అతనిని శిక్షించినందుకు తీవ్ర పరిణామాలు ఉంటాయని న్యాయమూర్తిని, వారి కుటుంబ సభ్యులను బెదిరించడం అమానుషమని వారు తెలిపారు. ఇప్పటికైన అధికారులు న్యాయవాదులపై, న్యాయమూర్తులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా పరిగణించి, కఠిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేసారు. అనంతరం విధులను బహిష్కరించిన న్యాయవాదులు కోర్టు ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మట్టెల తిరుపతి, ముక్కెర రాజు, మంచికట్ల శ్రీనివాస్, భానుకిరణ్, గోపు సమ్మిరెడ్డి, తాళ్ల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, కేశబోయిన అశోక్, పిట్టల రాజేష్, రాజు, శ్రావణ్‌లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

మత్స సహకార సంఘం కార్యాలయాన్ని ప్రారంభించిన.. జిల్లా వైస్ చైర్మన్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాలో మత్స సహకార సంఘాలు మరింత బలోపేతం కావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స సంపద కోసం మరిన్ని రాయితీలు కల్పిస్తూ, మత్స కార్మికులకు చేయుతనిస్తున్నారని జిల్లా సహకార సంఘాల వైస్ చైర్మన్ పేసర కుమారస్వామి, జిల్లా డైరెక్టర్ గొడుగు సమ్మయ్యలు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలంలోని చెల్వూర్ గ్రామంలో హుజురాబాద్ ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెని లి॥ ఆధ్వర్యంలో నూతన సంఘ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సంఘం హుజురాబాద్ మండల పరిధిలో పనిచేస్తుందని చెల్వూర్ మత్స సహకార సంఘంలోనే 500మంది సభ్యులు ఉంటారన్నారు. చెరువులలో, కుంటలలో సొంత భూములలో ఫిష్ ఫాంస్ ఏర్పాటు చేసుకుని అనేక రకాల చేప పిల్లల పెంపకాలను చేపట్టి ఉపాధి పొందవచ్చని, ఈ సంఘంలో మహిళలు, పురుషులు సభ్యులుగా ఉంటారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రతి సభ్యుడు అందిపుచ్చుకుని మత్స సంపద అభివృద్ధికి సమిష్టిగా అందరు తోడ్పడాలని ప్రాజెక్టు డైరెక్టర్ వినోద్‌కుమార్ వివరించారు. రేపు రానున్న కాలంలో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మత్స సహకార సంఘాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరింత ముందుకు సాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పాత తాలూకా ప్రాంతంలోని బోర్నపల్లి, జూపాక, జగ్గయ్యపల్లి, ధర్మారం, పావక్కపల్లి, వావిలాల గ్రామాలకు చెందిన మత్స సహకార సంఘాల చైర్మన్‌లు, డైరెక్టర్లు పిట్టల శోభారాణి, గొడుగు రాజు, భాస్కర్, రవి, గంట శ్రీనివాస్, నీలం రామారావు, నిమ్మల రమేష్, పోలు భిక్షపతి, పంజ రమేష్, నర్స య్యలతో పాటు చెల్వూర్ గ్రామానికి చెందిన మత్స సహకార సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 3 ట్రాక్టర్లు సీజ్

-- ట్రాక్టర్ డ్రైవర్ల పై కేసు నమోదు

-- సిఐ హరికృష్ణ

కమలాపూర్, ప్రభాత వార్త:

అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న 3 ట్రాక్టర్లను కమలాపూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం కమలాపూర్ పోలీసులు మూడు ట్రాక్టర్లను మనేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను అవసరమైన అనుమతులు లేకుండా చట్టవిరుద్ధంగా రవాణా చేస్తుండగా కమిషనర్ ఆఫ్ పోలీస్ (సిపి) సూచనల మేరకు సిఐ హరికృష్ణ, పోలీసు సిబ్బంది ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేశారు. ట్రాక్టర్ డ్రైవర్లు వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామంచ పరశురాం, జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన రామంచ నాగరాజు, జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన ఆకు అశోక్ లపై కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

వీణవంక, ప్రభాత వార్త:

యువత చెడు అలవాట్లను విడనాడి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని గ్రామ యూత్ అధ్యక్షుడు ఎట్టేపు మహేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఒక రోజు ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. టోర్నమెంట్ ఏర్పాటు చేసిన మహేష్ యాదవ్ ను గ్రామస్థులు అభినందించారు. అనంతరం విన్నర్ కోరపల్లి జట్టుకు 10 వేలు, రన్నర్ మామిడాలపల్లికి రూ. 5 వేలు నగదు బహుమతి తో పాటు షీల్డ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, యువకులు కాటిపెళ్ళి విజయ్, శివ, ప్రభు, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలు నిర్వహించాలి

నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలి

36 పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రుల, 14 కేంద్రాలలో ఉపాధ్యాయ ఎన్నికల నిర్వహ ణ

అదనపు కలెక్టర్ డి.వేణు ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలో పారదర్శకంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉపాధ్యాయుల కోసం 14 పోలింగ్ కేంద్రాలు, పట్టభద్రుల కోసం 36 పోలింగ్ కేంద్రాలను సిద్దం చేశామని, నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. నామినేషన్లు ఉపసంహరణ ముగిసిన తర్వాత ఉపాధ్యాయ పోటీలో 19 మంది అభ్యర్థులు, పట్టభద్రుల స్థానానికి 56 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, వీటికి సంబంధించి బ్యాలెట్ పేపర్లు అవసరమైన మేర మనకు అందుబాటులోకి వస్తాయని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ అధికారులకు అవసరమైన మొదటి దశ శిక్షణ అందించామని, శిక్షణకు గైర్హాజరైన సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, రెండవ దశ శిక్షణ కార్యక్రమంలో అందరూ పాల్గొనేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఓటర్ల జాబితా ప్రకారం బ్యాలెట్ బాక్స్‌లో కేటాయించాలని , అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు అందుబాటులోకి పెట్టుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు విధులు నిర్వహించే రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని, ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరు డబ్బు మద్యం, ఆభరణాలు ,ఎలక్ట్రానిక్ పరికరాలు, గ్రైండర్లు, ఇస్త్రీ పెట్టెలు, ఇతర పరికరాల పంపిణీ చేయకుండా గట్టి నిఘా పెట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన మేర మైక్రో అబ్జర్వర్లను కేటాయించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు సూచించారు. పెద్దపల్లి అమర్ నగర్‌లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన టేబుల్స్, సిబ్బంది భోజనం, పబ్లిక్ అడ్రస్ సిస్టం, కుర్చీలు, టెంట్, త్రాగు నీరు ఇతర వసతులను రెవెన్యూ డివిజన్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం సంబంధించి బృందానికి పూర్తిస్థాయి ఎన్నికల సామాగ్రి అప్పగించాలని, ముందుగానే చెక్ లిస్ట్ తయారు చేసుకుని అవసరమైన ప్రతి ఒక్కటి అందిందో లేదో ఒకటికి రెండుసార్లు క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. శాసనమండలి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ రమాణాశాఖ అధికారికి సూచించారు. ఈ నెల 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగనున్నందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద దివ్యాంగులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే 10 గంటలకు, 12 గంటలకు, 2 గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత 4 గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని అన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ స్లిప్పులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, 3.55 గంటలకు 4 గంటలకు పోలింగ్ ముగుస్తుందని ప్రకటించాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్‌లో తరలింపుకు పోలీస్ ఎస్కార్ట్ ఉండాలని తెలిపారు. ఎన్నికల విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా అటవీ అధికారి శివయ్య, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, రవాణా శాఖ అధికారి రంగారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరం..

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సబిత..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండలంలోని వన్నారం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ కార్యక్రమంలో భాగంగా బాలింతలు, గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సబిత కుమారి పాల్గొన్ని మాట్లాడుతూ బాలికల పట్ల వివక్షత చూపవద్దన్నారు. లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమన్నారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టిక ఆహారం

తీసుకున్నప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. ప్రభుత్వం గర్భని బాలింతలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందన్నారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, గ్రామాలలో బాల్య వివాహం చేస్తే హెల్ప్ లైన్ నెంబర్ 1098 ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. గృహహింస, వరకట్న నిషేధ చట్టం పై అవగాహన కల్పించారు. మహిళల సమస్యల పట్ల హెల్ప్ లైన్ 181,వృద్ధుల హెల్ప్ లైన్ 14567, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సమస్యలపై ఫోన్ చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అందిస్తున్న ఆరోగ్య మహిళా సేవలను వినియోగించుకోవలన్నారు. అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన చిన్నారుల నృత్యాలు పలువురు ఆకట్టుకున్నాయి. ముందుగా అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ రాష్ట్ర బృందం, యూనిసెఫ్ జిల్లా కోఆర్డినేటర్ కిషన్ స్వామి, ఇన్చార్జి సిడిపిఒ శ్రీలత, ఎంపీడీవో వరలక్ష్మి, ఎంఈఒ మధు సుధనాచారి, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ వెంకన్న, సూపర్వైజర్ ప్రవంతి, పంచాయతీ సెక్రెటరీ, సఖి సెంటర్ అడ్మిన్ లక్ష్మి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత, పోషణ అభియాన్ రోమీల,ప్రణీత అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సత్తా చాటిన గురుకుల విద్యార్థులు...

తెలంగాణ గురుకులాల్లో దేవంపల్లి ఐదవ స్థానం..

ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం

మానకొండూర్, ప్రభాతవార్త:

జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో మానకొండూర్ పరిధిలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల విద్యార్థులు ఐదుగురు విజయం సాధించినట్లు దేవంపల్లి గురుకుల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం తెలిపారు. పరీక్ష ఫలితాలలో గురుకుల

విద్యార్థులు రాచపల్లి ప్రదీప్ 92.2, జి.లోచన్ 84.27, కే. హరికుమార్ 73.94, పి. రామ్ చరణ్ 67.94, డి. రంజిత్ కుమార్ 67.2 శాతం సాధించినట్లు తెలిపారు. అలాగే తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల్లో మానకొండూరు దేవంపల్లి సి ఓ ఈ జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో ఐదవ స్థానంలో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేవంపల్లి గురుకుల పాఠశాలలో జేఈఈ మెయిన్స్ లో విజయం సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ గోలి జగన్నాథం, ఉపాధ్యాయులు అభినందించారు. గురుకుల పూర్వ విద్యార్థి మొగురం.రమేష్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు రెనుకుంట బాబు జేఈఈ విద్యార్థులకు ప్రోత్సాహకంగా పెన్నులను బహుకరించారి అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవంపల్లి సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ కొమురయ్య, జూనియర్ వాయిస్ ప్రిన్సిపాల్ రబియా, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

నిరుద్యోగ పట్టభద్రులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది

నిరుద్యోగ భృతే ఇవ్వనోళ్లు పట్టభద్రుల సమస్యలు పరిష్కరిస్తారా?

బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పినట్టే కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలి

బీజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు

చిగురుమామిడి, ప్రభాత వార్త

చిగురుమామిడి మండల కేంద్రములో బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ అధ్యక్షతన శుక్రవారం రోజున నిర్వహించిన పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎన్నికల సన్నాహక సమావేశం లో బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ ప్రతి నెల నిరుద్యోగ భృతి కింద రూ,4000 ఇస్తామని నిరుద్యోగుల ఓట్లు దండుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని , బీజెపి పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కకొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించడానికి బిజెపి శ్రేణులు కృషి చేయాలని బిజెపి పార్లమెంట్ కన్వీనర్

బోయిన్ పల్లి ప్రవీణ్ రావు అన్నారు. హుస్నాబాద్ బిజెపి శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున స్థానికంగా ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్ షాప్ ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పట్టభద్రులను, ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్ల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు కాంగ్రెస్ హామీ నిరుద్యోగ భృతి రూపాయలు 4000 నేటికీ ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతుందని , ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ, 56000 బాకీ పడిందన్నారు. పట్టభద్రులకు ఎలాంటి ఉపాధి చూపెట్టకుండా,నిరుద్యోగ భృతి కూడా ఇవ్వని కాంగ్రెస్ సర్కార్ పట్ల పట్టభద్రులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. నిరుద్యోగ పట్టభద్రులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. విద్యార్థుల, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది కేవలం బీజెపి యే అన్నారు. అందుకే జరగబోయే ఎన్నికల్లో బీజెపి గ్రాడ్యుయేట్స్ , టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళీ మనోహర్, గునుకుల మధుసూదన్ రెడ్డి, పీచుపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ బుధర్తి మహేందర్, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్ ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు గర్దాస్ సతీష్ కుమార్, మండల ఉపాధ్యక్షులు కంది శంకర్, గందే చిరంజీవి, పడాల శ్రీనివాస్, నక్క రాజేందర్, సందేవేన బాలయ్య, శ్యామకూర శేఖర్ రెడ్డి, దొంత కర్ణకర్, పెసరి హరీష్, సాగర్ రెడ్డి నడిగొట్టు కిరణ్, ఆకుల అజయ్, బుర్ర సతీష్, బొల్లి సాయి, పొన్నం శ్రీకాంత్, ఆరేళ్ల శ్రీనివాస్, కానవేని రజినీకాంత్, పైడిపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

డిసిసిబి పాక్స్ పదవీకాలం పొడిగించిన ప్రభుత్వం..

మానకొండూర్ సొసైటీ డైరెక్టర్ వాల అంజిత్ రావు

మానకొండూర్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) పాలకవర్గం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘల (పాక్స్) పాలకవర్గాల పదవీకాలాన్ని 6 నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మానకొండూర్ సొసైటీ డైరెక్టర్, కాంగ్రెస్ నేత వాల అంజిత్ రావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహకార సంఘాల పదవి కాలం ఆరు మాసాల పాటు పొడగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత సేవలు అందిస్తామన్నారు.

కరీంనగర్ వార్త

ముల్కనూర్ మోడల్ స్కూల్లో భారత కోకిల సరోజినీ నాయుడు జయంతి వేడుకలు

చిగురుమామిడి, ప్రభాత వార్త

చిగురుమామిడి మండలం లోని చిన్న ముల్కనూర్ లో గల మోడల్ స్కూల్లో గురువారం రోజున భారత కోకిల (నైటింగేల్ ఆఫ్ ఇండియా) సరోజినీ నాయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని స్కూల్లో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ తెలిపారు. వీరు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి, తొలి మహిళా గవర్నర్ గా పనిచేసిన సరోజినీ నాయుడు ఎంతో మందికి, ముఖ్యంగా మహిళా లోకానికి ఆదర్శమని కొనియాడుతూ వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం డ్రాయింగ్ పోటీలో ప్రథమ బహుమతి సాధించిన ఎన్ కార్తిక్, (ఎనమిదవ తరగతి లంబాడి పల్లి)గీసిన సరోజినీ నాయుడు చిత్రం అందరిని ఆకట్టుకుంది. కార్తిక్ ప్రతిభను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, తోటి విద్యార్థులు అభినందించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

ఎల్ఐసి ఉద్యోగులను కలిసి ఓటు అభ్యర్థించిన సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి

నరేందర్ రెడ్డి ఎల్ఐసి ఉద్యోగులను కలిసి ఓట్లు శుక్రవారం అభ్యర్థించారు.నరేందర్ రెడ్డి కి పట్టభద్రుల సమస్యల పై పూర్తి అవగాహన ఉందని రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి అన్నిటిని పరిష్కరించగలిగే నాయకుడు నరేందర్ రెడ్డే అని అన్నారు. ఇప్పటికే యాభై ఆరువేల ఉద్యోగాలు కల్పించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం భవిష్యత్తులో అన్ని కాళీలను భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకుంటుందన్నారు. ఉద్యోగుల సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దన్న సింగ్,ఎండి తాజ్,శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,షబానా మహమ్మద్, ముల్కల కవిత,అస్థాపురం తిరుమల జ్యోతిరెడ్డి,రజిత రెడ్డి, హసీనా, స్వప్న, పద్మ, శిల్ప, మూల జైపాల్, నెల్లి నరేష్, సుదర్శన్,కిషన్, సలీమొద్దిన్,షెహన్స, మాసూంఖాన్ , ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

పుల్వామా అమరవీరులకు ఘనంగా నివాళులు..

మానకొండూర్ ప్రభాతవార్త:

మానకొండూరు మండల కేంద్రంలో యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పుల్వామా ఉగ్రవాది దాడులో అమరులైన భరతమాత వీర సైనికుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమరవీరులైన దేశ సైనికుల సేవలు మరువలేనివని, ఫిబ్రవరి 14 దేశంలో బ్లాక్ డే అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ పోలీసులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలి

-- భూమిలేని నిరుపేదలకు 20 రోజుల పని కల్పించాలి

-- అడిషనల్ డిఆర్‌డివో శ్రీనివాస రావు

కమలాపూర్, ప్రభాత వార్త:

అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు కమలాపూర్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో

శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశించారు. నేటి నుంచి ప్రతి గ్రామంలో కనీసం 30 మంది కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని, అదే విధంగా ఉపాధి భరోసా కింద అనుమతి పొందిన క్యాటిల్ షెడ్లు, నాడేం కంపోస్ట్ పిట్స్, పొలం బాటలు, సిసి రోడ్లు, గ్రామపంచాయతీ నిర్మాణాలు, పండ్ల తోటల పెంపకం మొదలైన పనులన్నింటినీ మార్చి 25 లోగా పూర్తి చేసి, వాటికి సంబంధించిన చెల్లింపులు అన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ కింద నిర్దేశించినటువంటి పని దినాలను తప్పనిసరిగా ఈ ఆర్థిక సంవత్సరము మార్చి 31 వరకు విధిగా పూర్తి చేయాలని, లేని వారిపై కఠిన చర్యలు తీసుకొనబడునని ఆదేశించారు. మండలంలో మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్లన్ని వారం రోజుల లోపల పూర్తి చేయించాలని పంచాయతీ కార్యదర్శులను కోరడం జరిగింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భాగంగా 20 రోజుల కంటే తక్కువ పని చేసిన భూమిలేని నిరుపేదలకు మొదట 20 రోజులు నిండే విధంగా పని కల్పించాలని క్షేత్ర సహాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సిహెచ్ రవి, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా టెక్నికల్ ఆఫీసర్ శ్రీధర్, స్వచ్ఛ భారత్ మిషన్ అధికారి సంపత్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బిజిగిరి షరీఫ్ లో షబే బరాత్ వేడుకలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

ముస్లింల పవిత్ర మాసమైన షాబాన్ సందర్భంగా జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలోని జామే మస్జిద్ హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ రహమతుల్లాహ్ అలై దర్గాలో గురువారం రాత్రి భక్తి పారవశ్యంతో ముస్లిం సోదరులు షబేబరాత్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మానవులందరి భవిష్యత్తుకు షబ్ ఏ బరాత్ రాత్రి మార్గనిర్దేశనం చేస్తాడని ముస్లింల విశ్వాసం. ఈ సందర్భంగా పవిత్ర ఖురాన్ ను పఠించారు. మానవజాతి శ్రేయస్సు కోసం దువా చేశారు. జామే మస్జిద్ లో మత గురువులు మోలానా నియాజ్ రజా, మోలానా యాసీన్ భాజా పాషా అల్లాహ్ సందేశాలను, ఖురాన్ లోని సూక్తులను వివరించారు. ప్రత్యేక నమాజు చదివించారు. ముస్లిం సోదరులు అందరు కలిసి దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి రహమతుల్లాహ్ ఆలై సమాధులకు దర్శించుకుని చాదర్లు సమర్పించారు. ముస్లిం సోదరులు రాత్రంతా జాగరము చేశారు. ఈ వేడుకల్లో జమ్మికుంట మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అఫ్రఫ్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు గౌసుద్దీన్, జలీల్, ఇమ్రాన్ హుస్సేన్, అల్తాఫ్ ఇమ్రాన్, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్ళిన జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుగా జక్కిడి శివ చరణ్ రెడ్డి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండలం పక్షాన గాంధీ భవన్ లో జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి యువజన కాంగ్రెస్

నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో పార్టీ మరింత పటిష్టం చేయడం కోసం, పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడప గడపకు చేరవేసే విధంగా యువజన కాంగ్రెస్ ముందుంటుందని జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని స్థానిక మోత్కులగూడెం చౌరస్తా నుండి యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు రవి, అజయ్, వెంకటేష్, యువజన నాయకులు జావిద్, శివ, సతీష్, సల్మాన్, రాకేష్, అస్రఫ్, సురేష్, పవన్, రాజు, రవి, రాజేష్, ఆదర్శ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రైతన్నలకు ఎలాంటి సందర్భంలోనైనా మరిన్ని సేవలందిస్తాం

-- ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

కరోనా కష్టకాలంలో సైతం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతుల పక్షాన పని చేశాయని ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్యాక్స్ కార్యాలయంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, డైరెక్టర్లను శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటితో చైర్మన్, డైరెక్టర్లు పనిచేసి ఐదు సంవత్సరాలు పూర్తయిందని, ఈ ఐదు సంవత్సరాలలో రైతుల కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఎంతగానో కృషి చేస్తామన్నారు. పాలకవర్గం ఏర్పడినప్పుడు 11 కోట్ల వ్యాపారాలు నడుస్తున్నాయని, ఐదు సంవత్సరాలల్లో 37 కోట్ల వ్యాపారాలు పెంచామన్నారు. రైతుల సహకారంతో, డైరెక్టర్ల సహకారంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి పథంలో ముందుకెళ్లిందన్నారు. ఈ ప్రాంత రైతుల సహకారాలు ఎప్పటికి మర్చిపోలేమని, పాలకవర్గంపై మూపెట్టిన మమకారాలను జీవితాంతం గుర్తుంచుకుంటామన్నారు. అధికారంతో ఉన్నా, లేకున్నా రైతుల కోసం పనిచేస్తామని, రైతులకు ఎలాంటి అవసరం ఉన్న తనని సంప్రదించాలని చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి కోరారు. సొసైటీ ఉద్యోగుల తోడ్పాటుతో సంఘం అభివృద్ధిలో ముందుకెళ్తుందని, ఐదు సంవత్సరాల కాలంలో రైతుల కోసం గోదాముల నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మరికొన్ని భవనాలు నిర్మాణంలో ఉన్నాయని, వాటిని కూడా పూర్తిస్థాయిలో నిర్మించుకొని రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్ పంపు ఏర్పాటుకు కృషి చేసినప్పటికి, వివిధ కారణాల ద్వారా కాలేకపోయిందని, వచ్చే పాలకవర్గమైన పెట్రోల్ పంపు ఏర్పాటుకు కృషిచేసి ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. కరోనా కష్టకాలంలో సైతం సొసైటీ ఉద్యోగులు, పాలకవర్గం కలసి పని చేశారని, రైతన్నలకు ఎలాంటి సందర్భంలోనైనా మరిన్ని సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ లక్ష్మణ్, వైస్ చైర్మన్ లక్ష్మి కాంతారావు, డైరెక్టర్లు తోట రాజు, ఏరువ జేసింతా, కొండ వెంకటేశం, చెర్ల అమృత, దొబ్బల మల్లేశం, నల్ల సంజీవరెడ్డి, రొక్కం లచ్చిరెడ్డి, ఉత్కూరి సురేందర్ రెడ్డి, గుగులోతు భూలవ్వ, దొంతగోని రాజయ్య గౌడ్, చిందం రమేష్ తదితరులు ఉన్నారు.

హుజూరాబాద వార్త

ఘన సన్మానం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఇటీవల హైదరాబాద్ లోని ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియం లో జరిగిన మార్షల్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ కరాటే పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన ఎస్కే షాదుల్లా బాబా, జున్ను కావ్య, ఓ. సన్నిహిత, హుమేరా తస్లీమ్, సిహెచ్ ఆదిత్య వర్ధన్, సిల్వర్ మెడల్

సాధించిన సిహెచ్ సాయి చరణ్ లను, వీరికి మంచి శిక్షణ ఇచ్చిన వారి మాస్టర్ బ్లాక్ బెల్ట్ ఎస్కే జలీల్ ను శుక్రవారం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి. ముజాహిద్ హుస్సేన్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఖాలిద్ హుస్సేన్, జ్యోతిరావు పూలే కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ యాదగిరి నాయక్, లారీ అసోసియేషన్ నాయకులు ఎండి. సలీం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, గోస్కుల మధు, ఎండి. తౌసిఫ్, న్యూ కాకతీయ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, డైరెక్టర్ గోపాల్, డైరెక్టర్ వెంగళరావు, గ్లోబల్ షోటోకాన్ జిల్లా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్, తులసి లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ కి హుజురాబాద్ వాసులు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ హాకీ టోర్నమెంట్ కి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కు చెందిన ఫిజికల్ డైరెక్టర్ శ్యాంసుందర్, మాటూరి రాజేష్ లు ఎంపికయ్యారు. జడ్పీహెచ్ఎస్ ముల్కనూర్ లో ఫిజికల్ డైరెక్టర్ గా

విధులు నిర్వహిస్తున్న సాధుల శ్యాం సుందర్, కో ఆపరేటివ్ సొసైటీలో పనిచేస్తున్న రాజేష్ లు ఈనెల 15వ తేదీ నుండి 28వ తేదీ వరకు కాకినాడలో జరిగే ఆల్ ఇండియా " సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ " కు ఎంపికైనట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరి ఎంపిక పట్ల హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కార్యదర్శి గనిశెట్టి ఉమామహేశ్వర్, సీనియర్ క్రీడాకారులు తోట రాజేంద్ర ప్రసాద్, గుడ్డెలుగుల సమ్మయ్య, బండ శ్రీనివాస్, చింత శ్రీనివాస్, భూసారపు శంకర్, శ్రీనివాస్, రవి కుమార్, యూసుఫ్, సజ్జు, బండ రఘు, ఆరెల్లి రమేష్, తిరుపతి, కుమార్, సాయి కృష్ణ, ప్రదీప్, రాజేష్, విక్రమ్, సాంబ, వినయ్, వేణు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

పిఓ, ఓపిఓ లకు ట్రైనింగ్ కార్యక్రమం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పిఓ, ఓపిఓ లకు ట్రైనింగ్ కార్యక్రమం బోయినిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ. శ్రీధర్, మండల పంచాయితీ అధికారి శ్రావణ్ కుమార్, మండల విద్యాధికారి, టిఓటి బాల్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు కల్లెం వేయాలంటే బిజెపితోనే సాధ్యం

బిజెపి జాతీయ నాయకులు అల్జాపురం శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు కల్లెం వేయాలంటే బిజెపి పార్టీతోనే సాధ్యమని బిజెపి జాతీయ నాయకులు అల్జాపురం శ్రీనివాస్ అన్నారు. గోదావరిఖని మార్కండేయకాలనీలోని బిజెపి కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డితో కలిసి శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన పేరుతో బిసిలను తక్కువగా చేసి చూపించే ప్రయత్నం చేసిందని, దీంతో పెద్ద ఎత్తున ప్రజా వ్యతిరేకత రావడంతో వెంటనే ప్రభుత్వం చేసిన తప్పును సరిద్దిద్దుకునేందుకు మళ్లీ కులగణన సర్వే చేపడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి పరులకు మద్దతును ఇస్తుందని, రాష్ట్రంలో బిజెపి పార్టీ నుండి గెలిచినా ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన పోరాటం నిర్వహిస్తున్నారని అన్నారు. అలాగే కౌన్సిల్‌లో ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగ సమస్యలతోపాటు ప్రభుత్వాన్ని నిలదీయాలంటే బిజెపి అభ్యర్థులు కొమురయ్య, అంజిరెడ్డిలను గెలిపించాలని కోరారు. సొంత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే వారి పార్టీని ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని నిలదీసే పరిస్థితి నెలకొంటుందని తెలిపారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం నవ్వులపాలవుతుందని ఆరోపించారు. అసెంబ్లీలో, ప్రజా సమస్యలపై నిలదీసి కొట్లాడే వారు ఉండాలని, జీ హుజూర్ అనే వారు కాదని అన్నారు. సొంత పార్టీలోనే అంతర్మథనం కొనసాగుతోందని తెలిపారు. అలాగే విదేశాల్లో నిధులు తీసుకవస్తున్నామని చెప్తున్నారు కానీ వాటికి సంబంధించిన డిపిఆర్‌లను మాత్రం చూపించడం లేదన్నారు. ఇప్పటికే కోర్టు ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిన కూడా ఎటువంటి మార్పు రావడం లేదని విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మెరుగు హనుమంతు గౌడ్, రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, మండల అధ్యక్షులు జనగామ భూమయ్య, బోడకుంట సుభాష్, సురభి నవీన్, కొమ్మల ఆంజనేయులు, క్యాతం వెంకటరమణ, కోమల మహేష్, మచ్చ విశ్వాస్, మాదరబోయిన రాకేష్, జక్కుల ప్రవీణ్, బుంగ మహేష్, పద్మ, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

మెంబర్ షిప్‌తో ఎఐటియుసికి ఆర్థిక తోడ్పాటునందించాలి

యూనియన్ ఆర్జీ I బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో నిరంతరం కార్మిక వర్గ సంక్షేమం కోసం, వారి హక్కుల సాధన కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఎఐటియుసికి కార్మిక వర్గం అధిక సంఖ్యలో యూనియన్ మెంబర్ షిప్‌లో పాల్గొని ఆర్థిక తోడ్పాటును అందించాలని యూనియన్ ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం కోరారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి యూనియన్ మెంబర్ షిప్ కార్యక్రమాన్ని శుక్రవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11వ గనిలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్‌లో కార్మికుల సభ్యత్వం నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సంఖ్యలో మెంబర్ షిప్ చేయాలని ఆయన గని పిట్ కమిటి నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఫిట్ సెక్రెటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్, నాయకులు చెప్యాల భాస్కర్, పొన్నం రంజిత్, ఎండి.రియాజ్, సాయి క్రిష్ణ, అంగిడి రమేశ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతాం

ఎఐటియుసి ఆర్జీ I అధ్యక్షులు ఎంఎ గౌస్ డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతామని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 అధ్యక్షులు ఎంఎ.గౌస్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని విఠల్ నగర్, పైవింక్లయిన్ ఏరియాల్లో ఉన్న కాంట్రాక్టు కార్మికులను కలిసి అనంతరం జరిగిన వేర్వేరు సమావేశాల్లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్న వారికి జెబిసిసిఐ నిర్ణయించిన హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, ప్రతి నెలా 7వ తేదీ లోపు వేతనాలు చెల్లించే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా కార్మికుల ప్రధాన సమస్యలపై గురువారం రామగుండం పర్యటనకు వచ్చిన సింగరేణి సి అండ్ ఎండికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని యూనియన్ గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో డిమాండ్ పెట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం చొరవ చూపాలని, లేనిచో ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఎఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు కోట వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు వరికొప్పుల కొమరమ్మ, దేవమ్మ, పద్మ, సారయ్య, మహేశ్, సంతోష్, రాజు, రమ, వనిత, సంధ్య, సత్తయ్యతో పాటు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

మాజీ కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ జయంతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ సుష్మా స్వరాజ్ జయంతి వేడుకలను గోదావరిఖనిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యా రాణి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుష్మా స్వరాజ్ చిత్ర పటానికి సంధ్యారాణి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కేంద్ర మంత్రి గా సుష్మా స్వరాజ్ చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ ఏర్పాటులో కూడా సుష్మా స్వరాజ్ కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. బలిదానాలు వద్దు తెలంగాణ ముద్దు అని నినాదించిన నాయకురాలు సుష్మా స్వరాజ్ అని, ఆమె నేటి తరం నాయకురాల్లకు, తనలాంటి వారికి ఎంతో మందికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి అరవింద్, గుండబోయిన భూమయ్య, మచ్చ విశ్వాస్, మాదరబోయిన రాకేష్, కుర్రె రాజేందర్, జక్కని బాలు, ఆకాష్ గౌడ్, భాస్కర్, అపర్ణ, పద్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త

నీటి ఎద్దడి పై కలెక్టర్ సమీ.....

గోదావరి ఖని,ప్రభాత వార్త: .....

నీటి ఎద్దడి సమస్య ఎదుర్కోవడానికి జిల్లా కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాలతో రామగుండం నగర పాలక

సంస్థ అధికారులు వేసవి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేస్తున్నారు. ప్రధానంగా పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా లేని ప్రాంతాలపై దృష్టి సారించారు. ఈ మేరకు పదిహేనవ ఆర్థిక సంఘం ఆన్ టైడ్ గ్రాంట్స్ ఒక కోటి రూపాయలు కేటాయించగా రూ 50.00 లక్షల అంచనా వ్యయం తో పైప్ లైన్ల నిర్మాణం , రూ 30.00 లక్షల అంచనా వ్యయంతో లీకేజీల అరెస్ట్ , రూ 20.00 లక్షల అంచనా వ్యయంతో బోర్ వెల్ మెటీరీయల్ కొనుగోలు చేసి పాడై పోయిన బోర్లను ఉపయోగంలోకి తీసుకురావడం వంటి పనులను చేపడుతున్నారు. రామగుండం పట్టణం , పి కె రామయ్య కాలనీ , సప్తగిరి కాలనీ తదితర ప్రాంతాల్లో పనులు చేపడుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

నాల ఆక్రమణలను తొలగించాలి.

అదనపు కలెక్టర్ అరుణ శ్రీ.....

గోదావరి ఖని: ప్రభాత వార్త: .....

పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె, అరుణ శ్రీ శుక్రవారం నగరంలోని వివిధ డివిజన్ లలో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ తీరు, వివిధ సమస్యలను

పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా పి కె రామయ్య కాలనీ లోని ఎం పి పి ఎస్ పాటశాల సందర్శించారు. పాటశాల విద్యార్థుల సౌకర్యార్థం ఎన్ టి పి సి సంస్థ ఆధ్వర్యంలో డైనింగ్ హాల్ నిర్మించినప్పటికీ ఇంకా ప్రారంభించ లేదని ఉపాధ్యాయులు , విద్యార్థులు దృష్టికి తీసురావడంతో సంబందిత ఎన్ టి పి సి అధికారులతో ఫోన్ లో సంప్రదించి వెంటనే ఉపయోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే లోతట్టు ప్రాంతాన్ని ఫ్లైయాష్ తో నింపి చదును చేయించాలని ఎన్ టి పి సి అధికారులను ఆదేశించారు. అనంతరం మార్కండేయ కాలనీ లో నాలా ఆక్రమణకు గురయిన ప్రాంతాన్ని పరిశీలించారు. యుద్ద ప్రాతిపదికన సదరు నాలా ఆక్రమణ లను తొలగించాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఆదేశించారు. వీధి వ్యాపారుల సౌకర్యార్థం వెండ్సింగ్ జోన్స్ ఏర్పాటు చేసి కియోస్క్ లు నిర్మించడానికి సప్తగిరి కాలనీ , గోదావరి ఖని బస్ స్టాండ్ ప్రాంతాల్లో సానుకూల ప్రదేశాలను పరిశీలించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థకు చెందిన వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త మండలంలోని కాంగ్రెస్ నాయకులు అదిలాబాద్ కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరినరేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు లు పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లా డుతూ చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుడిలా పనిచేసి పట్టభద్రులను సంప్ర దించాలని కోరారు ప్రతి పట్టభద్రునికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి

పనులను వివరించాలని కోరారు పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నరేందర్ రెడ్డి శక్తివంతం లేకుండా కృషి చేస్తారని అన్నారు ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి పెర్మన్ల గంగాధర్ గౌడ్ మాజీ కౌన్సిలర్ పొట్టి అశోక్ పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

ఎన్నికల నియమావళి పై శిక్షణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రెండవ సాధారణ ఎన్నికల లో భాగముగా ఎన్నికల నియామవాళిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో అనుముల రాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి పి ఓ ఏపీఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల నియమావళి పై అనుకరించవలసిన వివిధవిధానాలపై శిక్షకులు రవికుమార్, మనోహరా చారి లు శిక్షణ ఇచ్చారు. శిక్షణలో పిఓలు 40, ఏపీవోలు 45 లకు గాను పి ఓ, ఏపీవోలు 67 మంది హాజరయ్యారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి ఎంపిడిఓ రాజేందర్, ఎంపీఓ రాజేశ్వర్ గౌడు లతోపాటు ఎన్నికల అదికారులు పాల్గొన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణములో సజావుగా నిర్వహించేందుకు తగిన సహాయ సహకారములు అందించాల్సిందిగా ఎన్నికల అదికారులను ఎంపిడిఓ ఈ సందర్భంగా కోరారు.

డిటిఎఫ్ చందుర్తి మండల శాఖ అధ్యక్షునిగా సురేష్,

చందుర్తి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (దీగినీ)చందుర్తి మండల శాఖ అధ్యక్షులుగా గుడిమల్ల సురేష్ ఎన్నికయ్యారు, శుక్రవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా సురేష్ ప్రధాన కార్యదర్శిగా మహేష్ ఎన్నికయ్యారు, రాష్ట్ర డిటిఎఫ్ నాయకులు బూర సదానందం,సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు వంగ తిరుపతి ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు, నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ మండల పరిధిలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ,పాఠశాలల బలోపేతానికి, విద్యా రంగ అభివృద్ధికి దీగినీ యూనియన్ తరపున సహకారం అందిస్తామన్నారు, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో అపరిష్క ృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలు, విద్యారంగ పరిష్కారానికి దీగినీ ఎల్లవేళలా పోరాటాలు సమ్మెలు, చేస్తుందని తెలిపారు, సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ఉపాధ్యాయుల తరపున ముందుంటామన్నారు, అలాగే ఉపాధ్యక్షులు గా బానోతు రాజు, భాగ్యలక్ష్మి, సేయిల మహేష్, కార్యదర్శులు గా ఈగ శ్రీనివాస్, కొండ రేవతి, ఆవుల లచ్చయ్య, కటుకం అమర్నాథ్ , జిందం లక్ష్మణ్, ఆడిట్ కమిటీ చైర్మన్ గా గర్రెపెల్లి వేణుగోపాల్ సభ్యులుగా మరియాల కార్తీక్ జిల్లా కౌన్సిలర్ గా గుర్రం కృష్ణారెడ్డి, గడప రఘుపతిరావు, జలంధర్ రెడ్డి, అంబాటి శంకర్,కోమ్మల జనార్ధన్, శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

క్షేత్ర స్థాయి పంటల పరిశీలన

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట

మండలములోని గాలిపెల్లిలో ఎస్సి కార్పొరేషన్ ద్వారా అర్హులకు అందించిన భూముల్లో వేసిన పంటలను కార్పొరేషన్ డిపివో మధు శుక్రవారం పరిశీలించారు . ఏయే పంటలు వేశారో లబ్దిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు . సేద్యానికి అనుకూలంగా ఉన్నాయా , ఎలాంటి వసతులు కల్పించాలని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు .సాగు చెయ్యడం వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితి ఏమైనా మెరుగు పడిందా అని తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో లబ్దిదారులు పాల్గొన్నారు .

ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు

చందుర్తి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

2 వ సాధారణ ఎన్నికలకు సంబందించి చందుర్తి మండలం లో పోలింగ్ అధికారులకు, సహాయ పోలింగ్ అధికారులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు, చందుర్తి రైతు వేదికలో చందుర్తి, రుద్రంగి ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించారు, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ రెడ్డి పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో చందుర్తి,రుద్రంగి ఎంపీడీవోలు ప్రదీప్,నటరాజ్ మండల విద్యాధికారి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూజారి మృతితో విషాదం

చందుర్తి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

చందుర్తి మండలంలో బండపల్లి, కిష్టంపేట, జోగాపూర్, రామారావు పల్లి, సనుగుల తదితర గ్రామాలకు పూజలు అందిస్తున్న కొల్లాపురం వేణు మాధవ శర్మ(45) వారం రోజుల క్రితం ప్రజ్ఞాపూర్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందగా ఐదు గ్రామాల్లో విషాదం నెలకొంది, కోనరావుపేట మండలం బావు సాయి పేట గ్రామానికి వేణుమాధవ్ పంతులు గత 20 సంవత్సరాలు నుండి పురోహితుడుగా సేవలందిస్తున్నారు, గ్రామాల్లో ప్రజలందరితో కలుపు మెల్పుగా ఉండే వేణుమాధవ్ పంతులు మృతి చెందడంతో గ్రామాల్లో విషాదం నెలకొంది, వేణుమాధవ్ కు భార్య, కుమారుడు ఉన్నారు, వేణుమాధవ్ అంతక్రియలు శుక్రవారం రాత్రి స్వగ్రామం బావుసాయి పేటలో నిర్వహించారు, వేణుమాధవ్ అంత్యక్రియలకు బండపల్లి గ్రామం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివెళ్లి నివాళులర్పించారు.

ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జగిత్యాల జిల్లా ఉపవైద్యాధికారి ఎన్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వివిధ కార్యక్రమాల పై చేపడుతున్న రికార్డుల నిర్వహణ తోపాటు కేంద్రానికి వస్తున్నా రోగుల సంఖ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు, అంతేకాకుండా పలు చర్మవ్యాధుల సమస్యలతో బాధపడుతున్న రోగులను ఆయన స్వయానా పరీక్షించి తగు సలహాలనుఅందించి వారికి మందులు అందజేశారు, కార్యక్రమంలో మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మోనిక పాల్గొన్నారు

నాయీ బ్రాహ్మణ సంఘానికి కుర్చీలు టేబుల్స్ అందజేత

గంగాధర.. ప్రభాత వార్త

గంగాధర మండలం కురిక్యాల గ్రామంలోని నాయీ బ్రాహ్మణ సంఘానికి. టి ల్ యువసేన అదినేత. సామాజిక వేత్త. తుడి లచ్చన్న. ఆర్థిక సహాయం తో కుర్చీలు టేబుల్ లు అందించడం జరిగింది.ఈ సందర్భంగా సంఘ సభ్యులు మల్లేశం.పెద్ద మహేందర్. లచ్చయ్య. రాజయ్య. మహేందర్. లక్ష్మిమాన్. జలంధర్. రామాంజం కృతజ్ఞతలు తెలిపారు

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

మున్సిపల్ కమిషనర్ నాగరాజు

చొప్పదండి ,ప్రభాతవార్త

చొప్పదండి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని మున్సిపల్ కమిషనర్ నాగరాజు ప్రజలకు పిలుపునిచ్చారు పురపాలక సంఘం పరిధిలోని రోడ్ల పైన చెత్త చెదారాన్ని ప్రజలకు సూచించారు దాని వలన వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఉన్నాయని అన్నారు ఇంటి ఆవరణలోనే తడి పొడి డబ్బాలను ఏర్పాటు చేసుకొని వాటిలో వ్యర్థాలను ఉంచుకొని పురపాలక సంఘం వాహనం వచ్చిన సమయంలో ఆ వాహనంలోనే చెత్తను వేయాలని సూచించారు ప్రతి ఒక్కరు శుభ్రతను పాటిస్తే ఆరోగ్య మున్సిపాలిటీని తయారు చేయవచ్చని అన్నారు ప్రజలందరూ సహకరించాలని కోరారు

రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తాను

/ ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి

వేములవాడ ప్యాక్స్ పాలకవర్గం ఐదేళ్ల పాలన పూర్తి అవడంతో డైరెక్టర్లకు సన్మానం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త: కరోనా కష్టకాలంలో సైతం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతుల పక్షాన పని చేశాయని ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లోని ప్యాక్స్ కార్యాలయంలో పదవీకాలం పూర్తి అవడంతో పాలకవర్గానికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, డైరెక్టర్లను శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పాలకవర్గం ఎన్నికై ఐదు సంవత్సరాలు పూర్తయిందని, ఈ ఐదు సంవత్సరాలలో రైతుల కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఎంతగానో కృషి చేసామన్నారు. పాలకవర్గం ఏర్పడినప్పుడు 11 కోట్ల ఉండే వ్యాపారాన్ని ఐదు సంవత్సరాలల్లో 37 కోట్ల వ్యాపారాలు పెంచామన్నారు. రైతుల సహకారంతో, డైరెక్టర్ల సహకారంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి పథంలో ముందుకెళ్లిందన్నారు. ఈ ప్రాంత రైతుల సహకారాలు ఎప్పటికీ మర్చిపోలేమని, పాలకవర్గంపై చూపెట్టిన మమకారాలను జీవితాంతం గుర్తుంచుకుంటామన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా రైతుల కోసం పనిచేస్తామని, రైతులకు ఎలాంటి అవసరం ఉన్న తనని సంప్రదించాలని కోరారు. సొసైటీ ఉద్యోగుల తోడ్పాటుతో సంఘం అభివృద్ధిలో ముందుకెళ్తుందని, ఐదు సంవత్సరాల కాలంలో రైతుల కోసం గోదాముల నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మరికొన్ని భవనాలు

నిర్మాణంలో ఉన్నాయని, వాడిని కూడా పూర్తిస్థాయిలో నిర్మించుకొని రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్ పంపు ఏర్పాటుకు కృషి చేసినప్పటికీ, వివిధ కారణాల ద్వారా కాలేకపోయిందని, వచ్చే పాలకవర్గమైన పెట్రోల్ పంపు ఏర్పాటుకు కృషిచేసి ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. కరోనా కష్టకాలంలో సైతం సొసైటీ ఉద్యోగులు, పాలకవర్గం కలసి పని చేశారని... రైతన్నలకు ఎలాంటి సందర్భంలోనైనా మరిన్ని సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ లక్ష్మణ్, వైస్ చైర్మన్ లక్ష్మీ కాంతారావు, డైరెక్టర్లు తోట రాజు, ఏరువ జేసింతా, కొండ వెంకటేశం, చెర్ల అమృత, దొబ్బల మల్లేశం, నల్ల సంజీవరెడ్డి, రొక్కం లచ్చిరెడ్డి, ఉత్కూరి సురేందర్ రెడ్డి, గుగులోతు భూలవ్వ, దొంతగోని రాజయ్య గౌడ్, చిందం రమేష్,తదితరులు ఉన్నారు...

వేములవాడలో దామోదరం

సంజీవయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్

బహుజన సేన ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త: వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ కార్యాలయంలో సంజీవయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, జిల్లా కేంద్రంలో ఉన్న దామోదరం సంజీవయ్య విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ అణిచివేయబడిన వర్గంలో పుట్టిన దామోదరం సంజీవయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా వారు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. దామోదరం సంజీవయ్య ఎదిగినా

విధానాన్ని నేటి యువ సమాజం ఆదర్శంగా తీసుకొని సామాజిక సమానత్వాన్ని మరియు జ్ఞానవంతమైన సమాజ నిర్మాణం కొరకు యువత పెద్ద ఎత్తున ముందుకు రావాలని కోరారు. వేములవాడ పట్టణంలో దామోదరం సంజీవయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, భవిష్యత్ తరాలకు మహనీయుల స్ఫూర్తిని విగ్రహాల రూపకంగా అందించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవయ్య నగర్ యువజన సంఘం అధ్యక్షులు కొంపెల్లి విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల భాను, ప్రజా సంఘాల నాయకులు పెరుమండ్ల సంతోష్, సిరిగిరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా జడ్జిపై చెప్పు విసరడాన్ని నిరసిస్తూ

న్యాయవాదుల విధుల బహిష్కరణ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

రంగారెడ్డి జిల్లా 9వ అడిషనల్ సెషన్స్ జడ్జి హరిష పై కరణ్ సింగ్ అనే నిందితుడు చెప్పు విసరడాన్ని నిరసిస్తూ విధులు బహిష్కరించినట్లు వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు కోర్టు ప్రధాన ద్వారం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ ఫోక్సో కేసులో కరణ్ సింగ్ అనే నిందితుడికి జీవిత ఖైదు విధించిన జడ్జిపై చెప్పు విసరడం అత్యంత బాధాకరమని, న్యాయ సూత్రాల ప్రకారం తీర్పులు చెప్పే న్యాయమూర్తులపై దాడులకు పాల్పడడం అత్యంత హేయమైన చర్య అని, న్యాయమూర్తులకు న్యాయవాదులుగా అండగా ఉంటామని, ఈ చర్యని నిరసిస్తూ విధులు బహిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజినీకాంత్, న్యాయవాదులునాగుల సత్య నారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, వేముల సుధాకర్ రెడ్డి, విద్యాసాగర్ రావు, రేగుల దేవేందర్ ,పెంటరాజు, గొంటి శంకర్, పిల్లి మధు, కటకం జనార్ధన్, బీమా మహేష్, మాదాసు దేవయ్య, సుంకపాక నవీన్ ,తాహెర్ పాషా,అనిల్ ,సుమన్ ,శ్రీకాంత్ ,మహేశ్ , మమతా ,పావని ఉన్నారు.

చందుర్తిలో బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహ సమావేశం

చందుర్తి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



చందుర్తి మండల కేంద్రంలో బిజెపి ఎన్నికల సన్నాహ సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ హాజరయ్యారు, ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమెల్ల అంజిరెడ్డి కొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు, బిజెపి బలపరిచిన అభ్యర్థికి మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు, ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు మొకిలె విజేందర్, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అల్లాడి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొన్నెబట్టి రాకేష్, జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు సంటి మహేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో లింగంపేట గ్రామం నుండి దర్రే దీనిష్, గుడిసె గంగరాజు, మాడిపెల్లి రాజిరెడ్డి పలువురు బిజెపిలో చేరారు.

12 గంటల దాటిన తెరుచుకొని వేములవాడ వ్యవసాయ కార్యాలయం

పనులున్నాయంటూ సిబ్బంది,రైతులతో సమావేశాలు ఉన్నాయంటూ కార్యాలయానికి రాని ఏ ఏ ఓ

కార్యాలయ తాళం తీయకపోవడంతో వివిధ పనుల కోసం వచ్చిన రైతుల నిరీక్ష

వేములవాడ రూరల్ ప్రభాతవార్త : ప్రభుత్వ కార్యాలయాలు సరైన సమయానికి తెరవకపోవడంతో వివిధ పనుల కోసం వచ్చిన ప్రజలు కార్యాలయాల బయట నిలబడి ఇబ్బందులు పడుతున్నారు. యాసంగి సీజన్ ప్రారంభం తో పాటు రైతు రుణమాఫీ, రైతుబంధు, సబ్సిడీ ఎరువులు, విత్తనాల పనులపై వేములవాడ వ్యవసాయ కార్యాలయానికి వచ్చిన రైతులకు కార్యాలయం తాళం తీయకపోవడంతో బయట నిరీక్షించాల్సి వస్తుంది. శుక్రవారం వేములవాడ మండల పరిషత్ ఆవరణలో ఉన్న వ్యవసాయ కార్యాలయానికి వెళ్లిన ప్రభాత వార్తకు కార్యాలయం తాళం తీయకపోవడం కనిపించింది. మధ్యాహ్నం 12 గంటలకు అయినా కార్యాలయ సిబ్బంది కార్యాలయం తీయలేదు. వివిధ పనుల కోసం గ్రామాల నుండి వచ్చిన రైతులు వ్యవసాయ కార్యాలయ సిబ్బంది కోసం వేచి ఉన్నారు. తాము వివిధ పనుల కోసం ఉదయం నుండి వేచి చూస్తున్నామని, అయినా కార్యాలయ సిబ్బంది మాత్రం రాలేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ కార్యాలయం అధికారులు, సిబ్బంది రైతులకు అందు బాటులో ఉండి వారి అవసరాలను తీర్చాలని పలువురు కోరుతున్నారు.

చందుర్తి లో మాజీ ముఖ్యమంత్రి సంజీవయ్య జయంతి వేడుకలు

చందుర్తి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి మొదటి దళిత ముఖ్యమంత్రి మాలల ఆశాజ్యోతి దళితులోకోసం కృషిచేసిన మహనీయుడు కీర్తిశేషులు దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల కమలాకర్, మండల ఉపాధ్యక్షులు సిరిగిరి సుధాకర్ కార్యవర్గ సభ్యులు రాగుల సుబ్రహ్మణ్యం, పంబ ప్రభాకర్, సంటిబాబు, బత్తుల అశోక్,ఆది మల్లయ్య, సంటిప్రసాద్,నీరటి శ్రీనివాస్తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు

- పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కొనరావుపేట, ప్రభాతవార్త.

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను కొనరావుపేట మండలంలోని జైసేవాలాల్ భూక్యారెడ్డి తండా (వట్టిమల్ల) గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. సేవాలాల్ మహారాజ్, జగదాంబ అమ్మవారికి, మేరమ్మ యాడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించచారు. ఆ అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఫిరోజ్ పాషా, మార్కెట్ డైరెక్టర్ అజీమ్ పాషా, చేపూరి గంగాధర్, పెంటల శ్రీనివాస్, మల్లేశం, మనోజ్, ప్రకాష్, సత్తయ్య, సేవాలాల్ దేవాలయ కమిటీ నాయకులు తదితరులున్నారు.

రైతులకు ఎల్లప్పుడూ అండగా సహకార సంఘం

- పిఎసిఎస్ అధ్యక్షుడు బండ నర్సయ్య

కొనరావుపేట, ప్రభాతవార్త.

రైతులకు ఎల్లప్పుడూ అండగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) ఉంటుందని కొనరావుపేట పిఎసిఎస్ అధ్యక్షుడు బండ నర్సయ్య అన్నారు. కొనరావుపేట పిఎసిఎస్ పరిధిలోని రైతులకు మంజూరు అయిన 62.5లక్షల విలువజేసే ఎల్‌టి లోన్స్ చెక్కులను శుక్రవారం పిఎసిఎస్ ఆవరణలో అధ్యక్షుడు బండ నర్సయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రాథమిక అవసరాలను తీర్చడంలో సహకార సంఘాలు కీలక పాత్ర వహిస్తాయని అన్నారు. రైతులకు గ్రామీణ ప్రాంతంలో ఎరువులు, విత్తనాలు, క్రాప్ లోన్స్ ఇతర సేవలు అందించడంలో సహకార సంఘాలు ముందుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భూమి రెడ్డి, డైరెక్టర్లు రమేష్ రెడ్డి, రమా ప్రభాకర్ రెడ్డి, మహేశ్వరీ, రామచంద్రం, కిషన్ రెడ్డి, పారెళ్ల రాజు, బానోతు అనిల్, భూపతి రెడ్డి, మెనేజర్ రఘునాథ్ శర్మ, సిఈఓ కేశవులు పాల్గొన్నారు.

మూసివేయబడ్డ ఎంపీసిపిని సందర్శించిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 పరిధిలో మూసివేయబడ్డ మేడిపల్లి ఓపెన్ కాస్ట్‌ను ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ శుక్రవారం సందర్శించారు. రానున్న ఎండాకాలం దృష్ట్యా రామగుండం ఏరియాలోని సింగరేణి కాలనీలలో ఉద్యోగుల నివాసాలకు త్రాగు నీటి సమస్య తలెత్తే అవకాశాలు ఉన్నందున, ప్రత్యామ్నాయ మార్గం సందర్శించినట్లు తెలిపారు. క్వారీలో స్టోర్ అయిన ఉన్న నీటిని పరిశీలించారు. ఈ నీటిని కాలనీలకు సరఫరా చేసేందుకు అవసరమైన ప్రణాళికలను పరిశీలించారు. త్వరలో క్వారీలోని నీటిని కాలనీలకు సరఫరా చేసేందుకు కావాల్సిన ఏర్పాట్లను ఈ సందర్భంగా అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఎస్‌సి సివిల్ వర ప్రసాద్, మేనేజర్ మల్లిఖార్జున్ యాదవ్ ఉన్నారు.

పెద్దపల్లి జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి సీజన్‌లో సాగు విస్తీర్ణం, రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకొని

37000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమగుతుందని ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని, జిల్లాలో నిన్నటి అమ్మకాలు పూర్తవగా మండలాల వారీగా జిల్లాలో యూరియా నిల్వలు మొత్తంగా 3323 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా వాడకం ఎక్కువైతే అగ్గి తెగులు సోకే ప్రమాదం ఉందని, రైతులు జాగ్రత్తగా యూరియా వాడాలని సూచించారు. రైతులు యూరియా విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మండలవ్యవసాయ అధికారిని సంప్రదించవచ్చని, యూరియా నిల్వలు అవసరాలకు పూర్తిగా సరిపడే విధంగా సన్నద్ధంగా ఉన్నాయని తెలిపారు.

విధులు బహిష్కరించిన ఖని న్యాయవాదులు

గోదావరి ఖని, ప్రభాత వార్త:.....

రంగారెడ్డి జిల్లా కోర్ట్ లో న్యాయమూర్తి పై నిందితుని దాడిని నిరసిస్తూ శుక్రవారం ఖని న్యాయవాదులు విధులు బహిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ న్యాయమూర్తి పై దుండగుని దాడి హేయమైన చర్య అని అన్నారు.నిందుతుణ్ణి చట్టప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ విధుల బహిష్కరణ తో ఆయా కోర్టులలో కార్యకలాపాలు నిలిచి పోయాయి.ఇక్కడ బార్ అసోసియేషన్ ప్రతినిధులు తౌటం సతీష్,జవ్వాజి శ్రీనివాస్ ,రామటెంకి శ్రీనివాస్ ,గోసిక శ్రీనివాస్ లింగస్వామి తదితరులున్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చెర్మన్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్‌ను

రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్‌లోని భక్తాంజనేయ స్వామి గ్రంథాలయంలో డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ 48వ డివిజన్‌లో ప్రజా గ్రంథాలయంను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగుల సంపత్ గౌడ్, దుబ్బ శ్రీకాంత్, బుక్క ప్రతాప్, అమిరిశెట్టి సతీష్, భాస్కర్, సంతు, పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు

పారుపల్లిలో గుడిసె దగ్ధం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన ఎనుగూరి మల్లమ్మకు చెందిన గుడిసె ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధం అయ్యింది. శుక్రవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంలో గుడిసెలో మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు వచ్చి మంటలను నియంత్రించే ప్రయత్నం చేయగా, అప్పటి గుడిసె పూర్తిగా దగ్ధం అయ్యింది. దీంతో గుడిసెలో ఉన్న నిత్యవసర సరుకులు, నగలు, బట్టలు పూర్తి కాలి బూడిద అయ్యాయి. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితురాలు మల్లమ్మ వేడుకుంది.

చికిత్స పొందుతూ పురోహితుడు మృతి

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన పురోహితుడు వేణు హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. హైదరాబాద్‌లో ఇటీవల గృహ ప్రవేశం పూజ పూర్తి చేసుకొని తిరుగు ప్రయాణంలో గౌరారం పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి నుంచి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమంగా మారి మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది.

ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ ఆఫీసర్ల పాత్ర కీలకం

కొనరావుపేట, ప్రభాతవార్త.

ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ ఆఫీసర్ల పాత్ర కీలకమని, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మాస్టర్ ట్రైనర్ శ్రీధర్ అన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో శుక్రవారం ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేవారు. కొనరావుపేట ఎంపిడిఓ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ శిబిరంలో మాస్టర్ ట్రైనర్ శ్రీధర్ మండల వ్యాప్తంగా ఉన్న పిఓ, ఎపిఓలకు ఎన్నికల విధానంపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ల వారిగా తీసుకోవాల్సిన ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్స్‌లు ఇతర ముఖ్యమైన ఎన్నికల విధానాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా బ్యాలెట్ బాక్స్‌ను వినియోగించే విధానం, ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటుతోపాటు ఎన్నికల ఏజెంట్ల నియామకం, ఎన్నికలు జరిగే సమయంలో తీసుకోవాల్సిన ముఖ్య జాగ్రత్తలపై వివరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ప్రతి విషయంలో అవగాహన కలిగి ఉండాలని, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి శిక్షణ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఆరిఫ్ పాషా తదితరులున్నారు.

ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 20న జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం ఎన్టీపీసీలోని కార్యాలయంలో పోస్టర్‌ను జిల్లా నాయకులు చిలుక శంకర్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు పూర్తయినా ఇప్పటి వరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వెంటనే ఇచ్చిన హామీల అమలుకై ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. ఈనెల 20న ఛలో హైదరాబాద్‌కు ఆరు గ్యారెంటీల లబ్ధిదారులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.బుచ్చన్న, జి.కుమార్, పి.స్వామి, ఆర్.రాయమల్లు, పి.వెంకటస్వామి, జి.రాజయ్య, శ్రీనివాస్, మధు తదితరులున్నారు.

మహిళల అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత

బుగ్గారం ప్రభాతవార్త 14 ఫిబ్రవరి

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికార కేంద్ర బృందం వారు నిర్వహిస్తున్న 10 సం. బేటి బచావో బేటి పడావో, కార్యక్రమంలో భాగంగా బుగారం మరియు శేకల్ల శ్టబీళీ పాఠశాలల్లో, చైల్డ్ హెల్ప్ లైన్ వారితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇందులో భాగంగా, జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ అశ్విని మాట్లాడుతూ లింగ సమానత్వం గురించి లింగ వివక్షత గురించి, మగ పిల్లలకి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత గురించి, పోప్స్కొ చట్టాల గురించి, భేటీ బచావో భేటీ పడవో గురించి వివరించడం జరిగింది. ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ నెంబర్స్ 1098 181 14567 1930 100 గురించి వివరించడం జరిగింది, ప్రతి బాలికను చదివించాలని విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. ఆడపిల్లలకి ఉన్నత విద్యా చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది. ఆడపిల్లల పైన వివక్షత, ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి, ఆడపిల్లలను చదివించాలి అనే విషయాలు చెప్పడం

జరిగింది, హక్కులు చట్టాల గురించి కూడా వివరించడం జరిగింది, మహిళ హక్కులు మరియు రక్షణల గురించి కెరీర్లో ఎలా ఎదగాలి అనే దాని గురించి వివరించడం జరిగింది. సైబర్ నేరాల గురించి, వాటి వలన కలిగే అనర్థాల నుండి ఎలా బయటపడాలి అనే విషయం చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం అశ్విని, గౌతమి, మరియు చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది మానస మరియు స్కూల్ బీలీ మోహన్ రెడ్డి, రాజశేఖర్ విద్యార్థినులు పాల్గొనడం జరిగింది.

ఉచిత కంటి వైద్య శిబిరం

గొల్లపెల్లి ప్రభాతవార్త :

జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్లలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో లయన్ రాజేశ్వరరావు ప్రోత్సాహంతో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో సుమారు వందమంది నేత్ర వైద్య చికిత్స కోసం పాల్గొనగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు.28 మందిని కంటి ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు వారిని ఆపరేషన్ నిమిత్తం కరీంనగర్ కు పంపించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు బొమ్మెన కుమార్, కార్యదర్శి సాయి నరహరి, రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

తాను చనిపోతూ కొందరికి ప్రాణం పోసిన యువ రైతు

శోక సంద్రంలో మునిగి పోయినా కుటుంబ సభ్యులు

,ఎండపల్లి ప్రభాతవార్త.

ఓ యువ రైతు తాను చనిపోతూ మరో నలుగురికి ప్రాణం పోసిన సంఘటన పలువురిని కంటతడి పెట్టించింది.స్థానికులు ,కుటుంబ సభ్యుల సమాచారం మేరకు మండలంలోని గోడిసెలపేట గ్రామానికి చెందిన చెందిన యువరైతు ముస్కు రాజేందర్ రెడ్డి(35) గత గురువారం ఉదయం ఇంటి వద్ద తల తిరిగి అపస్మారక స్థితిలోకి వెళ్ళగా గమనించిన కుటుంబ సభ్యులు బంధువులు హుటా హుటిన కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా పరీక్షించిన వైద్యులు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని సర్జరీ చేసినట్లు తెలిపారు.మరింత మెరుగైన వైద్యం కోసం 10 వ తేదిన వైద్యుల సలహా మేరకు సోమాజిగూడ యశోద హాస్పిటల్ కి తీసుకువెళ్ళగా అక్కడి వైద్యులు ప్రాణం నిలబెట్టడానికి అన్ని రకాల వైద్య సేవలు అందించి శత విధాల ప్రయత్నం చేసినప్పటికీ చివరికి 13 తేది గురువారం రోజున బ్రెయిన్ డెడ్ గా బంధువులకు తెలియజేయడం జరిగింది, డాక్టర్ల కోరిక మేరకు రాజేందర్ రెడ్డి అవయవాలను మరో నలుగురు ప్రాణం నిలబెట్టుటకు దానమియ్యమని కుటుంబ సభ్యులను కోరగా నలుగురి ప్రాణాలు నిలబెట్టుట కొరకు అవయవ దానానికి కుటుంబ సభ్యులు సమ్మతి తెలిపారు, కాగా మృత్యువుతో 8 రోజులు పోరాడిన ముస్కు రాజేందర్ ఇక లేరు అనే వార్త విన్న కుటుంబ సభ్యులు శోఖ సంద్రంలో మునిగిపోయారు,

బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు

గొల్లపల్లి ప్రభాతవార్త:

మండలంలోని చిల్వకోడూరు గ్రామానికి చెందిన ఎండి మజీద్ ను బూతులు తిట్టి చంపుతామని బెదిరించారని ఫిర్యాదు చేయగా వారిపై గొల్లపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. చందోలి గ్రామానికి చెందిన కటారి వంశీ, అశ్విన్ రావు, గుల్లకోటకు చెందిన సత్యం, దావ తిరుపతి బుధవారం రాత్రి ఫోన్ చేసి తిట్టారని అదేవిధంగా చిల్వాకోడూర్ ఎక్స్ రోడ్ వద్ద కు వచ్చి బూతులు తిడుతూ చంపుతామని బెదిరించారని మజీద్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య తెలిపారు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి

ధర్మపురి ప్రభాతవార్త.

త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి మండల కేంద్రంలోని బ్రాహ్మణ సంఘ భవనంలో శుక్రవారం ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తో కలిసి పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే 56 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించాయని, ప్రభుత్వ ఉద్యోగులకు సైతం నెల మొదటి తారీకు నాడే వేతనాలు చెల్లించడం జరుగుతుందని, గత ప్రభుత్వంలో ఉద్యోగులు నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని, విద్యార్థుల పట్ల , నిరుద్యోగుల పట్ల ఆయనకు మంచి అవగాహన ఉందని అలాంటి విద్యావేత్తకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విశ్వాసంతో ముందుకు వెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, శైలేందర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, సుభాష్, వెల్గటూర్ ఏ ఎం సి చైర్మన్ గోపిక, చిలుముల లక్ష్మణ్, రాకేష్, అజయ్, అప్పం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బీమా చెక్కు పంపిణీ.

ధర్మపురి ప్రభాతవార్త.

ధర్మపురికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సభ్యుడు తిరుమందాస్ సత్యనారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా నేషనల్ ఇన్సూరెన్స్ బీమా కంపెనీ ద్వారా మంజూరైన రూ 1 లక్ష విలువగల చెక్కును డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో డైరెక్టర్ తో కలిసి మృతుని భార్య శోభారానికి ఇట్టి చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ ఎల్లగౌడ్, సీఈఓ అయ్యోరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాల

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని గుంజపడుగు గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం ద్విచక్ర వాహనం అదుపుతప్పి అగ్గిమల్ల గ్రామానికి చెందిన మల్లెత్తుల మహేష్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహేష్ గొల్లపల్లి నుండి అగ్గిమల్లకి వెళుతుండగా గుంజపడుగు శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో కాలికి తీవ్ర గాయాలు అయ్యాయి స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించడంతో ఈఎంటీ అనిల్, పైలెట్ రవీందర్ అంబులెన్స్ లో జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.

అదుపుతప్పి కారు బోల్తా

...గొల్లపల్లి ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు కారు అదుపుతప్పి కల్వర్టు కింద పడిపోవడంతో అందులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ కు చెందిన విజయేందర్ రాజు మంచిర్యాల నుండి అబ్బపూర్ మీదుగా కరీంనగర్ వెళ్తుండగా చిలువకోడూర్ గ్రామ శివారులో ని వైకుంఠధామం సమీపంలో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది . స్థానికులు 108 అంబులెన్స్ సమాచారం అందించడంతో బాధితుడిని ఆస్పత్రికి తరలించారు

క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు ఎక్స్ రే పరీక్షలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 100 రోజుల నిక్షయ్ శివిర్‌లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో క్షయ వ్యాధి అనుమానితులకు ఎక్స్ రే పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జి.అన్నప్రసన్న కుమారి తెలిపారు. ఆలస్యంగా క్షయ వ్యాధిని గుర్తించడం వలన ఇది సోకిన వారిలో మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని, మరణాలను తగ్గించేందుకు వ్యాధి గ్రస్తులను త్వరగా గుర్తించుటకు నిక్షయ్ శివిర్ కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉన్న వారి సమాచారం, తెలియజేశారు. జిల్లాలో 93,142 మందిని గుర్తించడం జరిగింది, వీరిలో 20శాతం 18,628 మందికి క్షయ వ్యాధి లక్షణాలు ఉండే అవకాశం ఉందని తెలిపారు. క్షయ వ్యాధి లక్షణాలను వివరిస్తూ రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన ఎక్స్ రే పరీక్షల కేంద్రాల వివరాలను తెలిపారు. అనుమానితులు ఇచ్చిన తేదీన ఎక్స్ రే పరీక్షలకు వెళ్లాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్షయ వ్యాధి నివారణకు తోడ్పాటు అందించాలని అన్నారు.

పెద్దపల్లిలో 100 శాతం వసూలు పూర్తి చేయాలి

మేళాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి పురపాలక భవనంలో ఆకస్మిక తనిఖీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలో 100 శాతం ఆస్తి పన్ను, ట్రేడ్ ఓలెసెన్స్ రెన్యూవల్స్ వసూలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని పురపాల క భవనాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. పురపాలక భాగంలోని ప్రతి సెక్షన్‌ను కలెక్టర్ పరిశీలించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఆర్ఎస్, ట్రేడ్ ఓలెసెన్స్ మేళాలను కలెక్టర్ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వార్డు అధికారులు మున్సిపల్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని క్షేత్ర స్థాయిలో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఎల్ఆర్ఎస్, ట్రేడ్ ఓలెసెన్స్, వివిధ మేళాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు లేకుండా మందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మేనేజర్ శివప్రసాద్, ఏ ఈ సతీష్ , సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

ముగిసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు...

ఘనంగా చక్రస్నానం. .. అధిక సంఖ్యలో పాల్గొన్నభక్తులు. ..

మహా ప్రసాదంగా అన్నదానం...

పుల్వామా దాడుల్లో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులు.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని పురానిపేట్ లో గల శ్రీ ఆంజ నేయ శివపంచాయత్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో తేదీ 102 2025 నుండి 1402 2025 వరకు ఐదు రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాల భాగంగా చివరి రోజు శుక్రవారంన జరిగిన వేడుకలలో స్వామివారికి సప్త నదుల నుండి అలాగే మహాకుంభమేళ నుండి తీసుకువచ్చిన గంగాజలాల తో సహస్ర కళాశాభిషేకములచే స్వామివారికి ఘనంగా చక్రస్నాన్ని భక్తుల మధ్య జరిపించినారు. ఫలాభిషేకం,పూలాభిషేకం తదుపరి పూర్ణాహుతి ధ్వజారోహణం గ్రామ బలి రుత్విక్ సన్మానం జరిపినారు. తదుపరి భక్తులచే స్వామివారికి చక్రస్నాన్ని చేపించినారు. ఈ ఐదు రోజుల కార్యక్రమాలు అన్నింటినీ ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహస్వామి ఉపాసకులు పూర్ణచంద్రచార్యులు,వేద పండితులచే ఘనంగా నిర్వహించారు. పూజ అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు హారతితోపాటు దర్శనాన్ని, తీర్థ ప్రసాదాలు కల్పించారు. విచ్చేసినటు వంటి భక్తులకు ఒడి బియ్యాల తో చేసిన అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు ఐదు రోజులలో పాటు జరిగిన మహా కార్యక్రమాలకు విచ్చేసినటువంటి భక్తులకు ఆలయ కమిటీ,ఆలయ సేవకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యంగా 2019 సంవత్సరం లో పుల్వామా దాడులలో మరణించిన వీర జవాన్లకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించి పై కార్యక్రమాలు చేసినారు. మనకోసం వారి ప్రాణత్యాగాన్ని చేసిన వీర మరణం పొందిన జవానుల కుటుంబాలు ఆరోగ్యంగా చల్లగా ఉండాలని ఆ దేవ దేవుడు నరసింహ స్వామిని ప్రతి ఒక్కరు వేడుకున్నారు.

వేసవి వడగాలుల నష్టాల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

వేసవి వడగాల్పుల నష్టాల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వేసవి వడ గాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లోని ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు సరిగ్గా పని చేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలని అన్నారు.మార్చి నుంచి జూలై వరకు ఆశా కార్యకర్త నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు వరకు ప్రతి ఒక్కరి దగ్గర అవసరమైన మేర ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు.

వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరిస్తూ ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో ఫైర్ ఆడిట్ నిర్వహించాలని అన్నారు.సమ్మర్ హీట్ వేవ్ నిర్వహణ కోసం జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాల వద్ద చల్లని త్రాగునీరు అందుబాటులో ఉండేలా చలి వేంద్రాల ఏర్పాటు చేయాలని అన్నారు. వడ గాల్పుల పై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. సాంస్కృతిక సారథి కళాకారులచే ఐ.ఈ.సీ మేటిరియల్ లోని అంశాలను బస్టాండ్, మార్కెట్ వంటి ముఖ్యమైన ప్రదేశాల వద్ద ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు.జిల్లా అధికారుల ట్విట్టర్, ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ అకౌంట్ , జిల్లా వెబ్ సైట్ లలో కూడా హీట్ వేవ్ నుంచి సంరక్షించేందుకు చేపట్టే జాగ్రత్తల గురించి ప్రచారం చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఉన్న టీచర్లు, కార్యకర్తల ద్వారా గ్రామాలలో ప్రచారం చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి సమయాలను మార్పుచేయాలని అన్నారు.ఈ సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ.రజిత, ఇన్చార్జి డిపిఓ శేషాద్రి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి వి.శ్రీధర్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది, ప్రోగ్రాం ఆఫీసర్లు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సంబంధిత ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోమోగిన పురవీధులు

గడప గడపకు భక్తుల బ్రహ్మరథం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రాంతంలో ముక్కోటి దేవతల ఆలయాలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్న జమ్మికుంట పట్టణంలో ఈ మాఘమాసంలో అనేక ఆలయాలలో బ్రహ్మోత్సవాలు, వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్తర తెలంగాణ ప్రాంతానికి ఆనాడు 1939లో కొండూరు వంశస్థులు అన్నపూర్ణ, విశాలక్షి సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయం (బొమ్మలగుడిని) ఆనాడు లక్షలాది రూపాయల వ్యయంతో అపురూపమైన శిల్పకళతో నిర్మించారు. ఈ ఆలయాన్ని చూసిన తెలంగాణ ప్రాంతంలోని పలు జిల్లాల వ్యాపార, వాణిజ్య వర్గాలు ఖమ్మం, వరంగల్, మహాబూబాబాద్, సిద్దిపేట, నిజామాబాద్ లాంటి ప్రాంతాలలో ఇలాంటి ఆలయాలనే నిర్మించారు. ఆనాడు కొండూరి వారి 50 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో 1108 హోమ గుండాలు నిర్మించి మహా చండీయాగాన్ని బొమ్మల గుడి ప్రాంగణంలో నిర్వహించగా, ఆనాటి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య, ఆయన మంత్రివర్గ సహచరులు, రాష్ట్ర అధికార యంత్రాంగం ఈ కార్యక్రమానికి హాజరైన ఘన చరిత్ర కల్గిన ఈ విశ్వేశ్వర ఆలయంలో గత ఐదు రోజులుగా షడ్ శీతి: 86వసంతాల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నెల 10వ తేదిన ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు విశేష పూజలతో అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం, నిత్య సేవలు జరుగుతున్నాయి. 12వ తేదిన శివపార్వతుల కళ్యాణాన్ని కొండూరి ప్రాంగణంలో ఆకాశమంత పందిళ్ల వేసి, భూదేవి అంత పీటలపై ఘనంగా నిర్వహించారు. గురువారం పెద్ద రథం నిర్వహించగా, శుక్రవారం శివపార్వతులను సర్వంగా సుందరంగా సప్త వర్ణాల పుష్పాలతో అలంకరించిన రథంపై పట్టణంలోని పురవీదుల గుండా 8గంటల పాటు ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో తపస్వి అకాడమీ, భవాని భజనమండలి వారి ఆధ్వర్యంలో శాస్త్రీయ కొలాటాలు, కూచిపూడి నృత్యాలు నిర్వహించగా, చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రథాన్ని భక్తులు లాగుతుండగా, పట్టణ ప్రజలు గడప గడపకు బిందెడు నీళ్ల తీసుకువచ్చి, రథానికి నీళ్ల ఆరగిస్తూ మంగళ హారతుల తో శివపార్వతులకు స్వాగతం పలికారు. ఎక్కడ చూసిన జమ్మికుంట పట్టణం లో శివనామస్మరణతో పట్టణ పురవీదులు పిక్కటిల్లి పోయాయి. చిన్న పిల్లల వేషదారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయ ప్రధాన అర్చకులు మండలేముల వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఊరేగింపు కార్యక్రమానికి పట్టణ పుర ప్రముఖులు ప్రముఖ వ్యాపారి బచ్చు వీరలింగం, బచ్చు భాస్కర్, జి రాజమౌళి, జడల భాస్కర్, రిటైర్డ్ ఈవో ఇమ్మడి జనార్దన్, యాంసాని సురేష్, గందె రఘు, పురం వైకుంఠం, ఆలయ ప్రభుత్వ సహాయ ఎక్సిక్యూటివ్ నారాయణరెడ్డి, డాక్టర్ సురేష్, పాకాల రవీందర్, ఆరెల్లి శ్రీనివాస్, అయిత చంద్రమౌళి, కంబపాటి సతీష్, భూపతి రాజన్నలతోపాటు పలువురు పాల్గొన్నారు.